ప్రజాశక్తి

గురువారం 28 నవంబర్ 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

సిఎం పర్యటన విజయవంతానికి

పక్కా ప్రణాళిక..

- మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌ను గొప్పగా నిర్వహించాలి
- అధికారులకు కలెక్టర్ వెంకటమురళి ఆదేశం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను జయప్రదం చేయడానికి అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ జె వెంకటమురళి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనపై జిల్లా అధికారులతో స్థానిక బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆయన సమావేశం నిర్వహించారు. ముందస్తు ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను గొప్పగా నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హాజరుకానున్నారని తెలిపారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. జిల్లాలోని 1,431 ప్రభుత్వ పాఠశాలల్లో ఈ సమావేశాలు జరపాలన్నారు. అతిథులంతా ఒకేచోట లేకుండా ప్రతి పాఠశాలలో స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఐదు నుంచి 10వ తరగతి వరకు విద్యాబోధన జరుగుతుండగా, 23 తరగతి గదులలో 912 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని చెప్పారు. పాఠశాలలో చదువుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గహాలలో వసతి పొందుతున్న విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించి వారి తల్లిదండ్రులకు ఆహ్వానం పంపాలన్నారు. పట్టణంలో ఉండే విద్యార్థుల తల్లిదండ్రులకు ఘనంగా ఆహ్వానం పంపాలన్నారు. ఆహ్వానించే ప్రక్రియలో సచివాలయాల సిబ్బంది సేవలను వినియోగించుకోవాలన్నారు. ఇందుకోసం ఆహ్వాన కమిటీ ఏర్పాటు చేశామని, కమిటీకి కోఆర్డినేటర్‌గా రేపల్లె ఆర్డీవో వ్యవహరిస్తారన్నారు. ఉన్నతస్థాయికి ఎదిగిన పూర్వ విద్యార్థులను ఆహ్వానించాలన్నారు.

విద్యార్థుల ప్రోగ్రెస్‌పై సమీక్షించేందుకు విద్యాశాఖ అధికారులు ▶ 3లో

నేటి నుంచి

తుపాన్ ప్రభావం



మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం క్రమంగా బలపడి తుపాన్‌గా మారనున్న నేపథ్యంలో గురువారం నుంచి దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడనున్నాయని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు. ప్రస్తుతం శ్రీలంక తీరాన్ని అనుకొని ఉన్న వాయుగుండం తమిళనాడు వైపు పయనిస్తోంది. దీని ప్రభావంతో రానున్న నాలుగు రోజుల పాటు ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో వర్షాలు పడనున్నాయి. తీరం వెంబడి బలమైన గాలులు ఉంటాయని, మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్ళకూడదని హెచ్చరికలు జారీ చేశారు. వాయుగుండం గంటకు 13 కిలోమీటర్ల వేగంతో కదులుతూ బుధవారం రాత్రికి ట్రింకోమలీకి ఆగ్నేయంగా 120 కిమీ, నాగపట్టణానికి దక్షిణ ఆగ్నేయంగా 370 కి.మీ, చెన్నైకి దక్షిణ ఆగ్నేయంగా 550 కి.మీ దూరంలో తీవ్ర వాయుగుండం కేంద్రీకతమై ఉందని అధికారులు తెలిపారు. వరిని రక్షించుకునే చర్యలు రైతులు చేపట్టాలని, ఇతర వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

రైతుల నుంచి

ప్రతి గింజా కొంటాం..

పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

రైతులతో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి-కొల్లూరు

రైతులెవరూ ఆందోళన చెందవద్దని, వరి సాగు చేసిన రైతుల నుంచి ప్రతి గింజా కొంటామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ హామీ ఇచ్చారు. మంత్రి బుధవారం కొల్లూరు మండల పరిధిలోని ఈపూరు, క్రాప గ్రామాల్లో పర్యటించి అక్కడి ధాన్యం కల్లాలను పరిశీలించారు. రైతులు తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టి తెచ్చారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఈ క్రాప్ చేసిన రైతులకు చెందిన ధాన్యం మాత్రమే కొంటామని చెబుతున్నారని, తేమ శాతం విషయంలో కూడా సమస్య ఉందని చెప్పారు. గ్రామాల్లో ఈ-క్రాప్ సక్రమంగా చెయ్యలేదని, ఈ కారణంగా తాము మిల్లర్లకు ధాన్యం తెగనమ్మాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు సాగు చేసిన పంటలను ఎందుకు ఈ క్రాప్ చెయ్యలేదని అధికారులపై మంత్రి మండిపడ్డారు. 24 గంటల్లో సమస్యను పరిష్కరించాలని, రైతులు ధాన్యం అమ్ముకునేందుకు ▶ 3లో



మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయము

మద్దిపాడు మండలం :: ప్రకాశం జిల్లా

- ఈ కార్యాలయము అవినీతి రహితము
- పని చేయడం మా బాధ్యత
- ప్రజలు ఎవరూ మీ యొక్క పనుల కొరకు డబ్బులతో ప్రలోభపెట్టవద్దు.

లంచం ఇవ్వటం – తీసుకోవడం నేరం

ఇట్లు

మండల పరిషత్ అభివృద్ధి అధికారి

మండల ప్రజా పరిషత్ :: మద్దిపాడు

అవినీతి నిరోధక శాఖ

టోల్ ఫ్రీ నెం : 14410

మద్దిపాడు ఎంపిడిఒ కార్యాలయంలో అంటించిన పోస్టర్

'ఈ కార్యాలయం అవినీతి రహితం'

ప్రజాశక్తి మద్దిపాడు

'ఈ కార్యాలయం అవినీతి రహితం..పని చేయడం మా బాధ్యత..' అంటూ మద్దిపాడు ఎంపిడిఒ కార్యాలయంలో అంటించిన పోస్టర్ ప్రజలను ఆకట్టుకుంటోంది. పోస్టర్‌కే పరిమితం కాబోమని, ఆచరణలో చూపిస్తామని ఎంపిడిఒ జ్యోతి స్పష్టం చేశారు. లంచం ఇవ్వడం.. తీసుకోవడం నేరం అంటూ.. ఎవరైనా లంచం అడిగితే అవినీతి నిరోధక శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 14410కు ఫోన్ చేయాలని ఆ నెంబర్‌ను ఆ పోస్టర్‌లో నమోదు చేశారు. ఈ పోస్టర్ మండలంలో చర్చనీయాంశమైంది.

లింగ నిష్పత్తి తేడా

అధికంగా ఉంటే సహించం..

- చీరాల, వేమూరులో బిఎల్‌వోలు సరిగా పనిచేయడం లేదు..
- మృతుల ఓటర్లు ఎందుకు తొలగించలేదు..
- అధికారులపై రోల్ అబ్జర్వర్ సూర్యకుమారి ఆగ్రహం

మాట్లాడుతున్న సూర్యకుమారి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఓటర్ల జాబితాలో లింగ నిష్పత్తి తేడా అధికంగా ఉంటే సహించేది లేదని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ, వద్ధుల సంక్షేమ శాఖల ప్రభుత్వ కార్యదర్శి, రోల్ అబ్జర్వర్ ఎ.సూర్యకుమారి తెలిపారు. సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితాపై ఈఆర్‌ఓలు, ఏఈఆర్వోలతో బుధవారం స్థానిక కలెక్టరేట్లో ఆమె సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పర్చూరు, చీరాలలో నియోజకవర్గాలలో లింగ నిష్పత్తి సరిగా లేకపోవడం ఏమిటని అధికారులను నిలదీశారు. చీరాల, వేమూరు నియోజకవర్గాలలోని బిఎల్‌వోలు సరిగా పనిచేయడం లేదని గుర్తించామన్నారు. అధికారులు నిర్లిప్తంగా ఉంటే కుదరదన్నారు. గైర్హాజరైన పర్చూరు ఈఆర్‌ఒకు మెమో జారీ చేయాలని ఆదేశించారు. మతుల ఓటర్లు తొలగింపు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే బాధ్యత అధికారులపై ఉందన్నారు. కొత్త ఓటర్లను చేర్పించడం కోసం అన్ని ప్రాంతాలలో విస్తతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితాకు 2.73 లక్షల దరఖాస్తులు వచ్చాయని, తక్షణమే వాటిని విచారించాలన్నారు. గడువులోగా పరిష్కరించాలన్నారు. ఆధార్ అనుసంధానం ప్రక్రియ కేవలం 84 శాతం ఉండడంపై అసహనం వ్యక్తం చేశారు. పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ జరగాలంటే ప్రతి ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేయాలన్నారు. గడిచిన 8 నెలల్లో 3,163 మంది ఓటర్లు వలసలు వెళ్లడంపై ఆరా తీశారు. జనవరిలో సవరణ ఓటర్ల జాబితా విడుదల చేస్తామని తెలిపారు.

ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను వేగంగా పరిష్కరిస్తున్నామని కలెక్టర్ ▶ 3లో

మాట్లాడుతున్న కారుమూరి నాగేశ్వరరావు

కార్యకర్తలకు అండగా ఉంటాం..

వైసిపి రీజినల్ కోఆర్డినేటర్ కారుమూరి

ప్రజాశక్తి-దర్శి

వైసిపి కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం దర్శిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కారుమూరి వెంకట నాగేశ్వరరావు, జిల్లా కోఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడారు. పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో ఇబ్బందులను, నిర్బంధాలను ▶ 3లో

గుంతల మయంగా రహదారి

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

సిఎస్‌పురం నుంచి కనిగిరి వెళ్లే ఆర్అండ్‌బి రహదారి గుంతలతో అధ్వానంగా తయారైంది. దీంతో రాకపోకలు సాగించేందుకు వాహన చోదకులు ఇబ్బందులకు గురవుతున్నారు. బికెవి గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణంలో భాగంగా టిప్పర్లు, భారీవాహనాలు అధిక లోడుతో ఈ రహదారిపై రాకపోకలు సాగిస్తున్నాయి. ఫలితం కొన్ని చోట్ల రహదారి ధ్వంసమైంది. తారు లేచిపోయి పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయి. రామాపురం రోడ్డు దగ్గర నుంచి వెలిగండ్ల మండలం మొగుల్లూరు వరకూ రహదారి అనేక చోట్ల ధ్వంసమైంది. దీంతో వాహన చోదకులు అనే ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బి అధికారులు స్పందించి రహదారిపై ఏర్పడిన గుంతలకు మర్మతులు చేయించాని వాహనచోదకులు, ప్రజలు కోరుతున్నారు.

ధ్వంసమైన రహదారి

కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి-సంతనూతలపాడు

విజయవాడలో వచ్చే 26న ఐఎల్‌పి వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సుందరం తెలిపారు. మండల పరిధిలోని మంగమూరు గ్రామంలో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఎల్‌పి, దళిత గిరిజన హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఎస్‌సి,ఎస్‌టి, బీసీ, ముస్లిం మైనార్టీలు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. .మూడవసారి ఎన్నికైన నరేంద్ర మోడీ ఈ దేశంలో మతతత్వ శక్తులకు అవకాశం కల్పిస్తూ ప్రజలపై మోయలేని భారాలు మోపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఏసు, యుగంధర్, అంబేద్కర్ యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి. 51/2016
ఇన్
ఓ.ఎస్. 224/2015

చిలకల చెంచిరెడ్డి .... డి.హెచ్.ఆర్
వర్సెస్
నాగిరెడ్డి రామకృష్ణారెడ్డి ..... జె.డి.ఆర్
టు,
నాగిరెడ్డి రామకృష్ణారెడ్డి, తండ్రి: సుబ్బారెడ్డి
పిచ్చిగుంట్లపల్లి గ్రామం, గజ్జలకొండ పోస్టు
మార్కాపురం మండలం, ప్రకాశం జిల్లా.

ఈ నెంబరు డి.హెచ్.ఆర్, ఈ నెంబరు ఇ.పి. షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని వేలం వేయించి ఈ డిక్రీ బాకీని ఇప్పించవలసినదిగా కోరుతూ ఈ ఇ.పి.ని దాఖలు చేసినందున ఇందులో నీ అక్షేపణలు తెలుపుకొనుటకు 29-11-2024వ తేదీకి వాయిదా వేయడమైనది. ఆ రోజు ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయముగా కానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై నీ అక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా: 29-11-2024
మార్కాపురం
పురాణం సుబ్రహ్మణ్యం,
బివిఎస్సి, బియల్,
డి.హెచ్.ఆర్ తరపు అడ్వకేట్
మార్కాపురం.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No : 170/2024

అంబవరపు భాస్కరరెడ్డి .. వాది
వర్సెస్
గుడిమె జయన్న .. ప్రతివాది

ప్రతివాది
గుడిమె జయన్న తండ్రి దానం,
రిటైర్డు సర్వే, పామూరు పల్లె గ్రామం
మరియు పోస్టు,కొమరోలు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరులోని వాది దావా బాకి రాగోరి ప్రతివాది పైన దావా దాఖలు చేసియున్నారు. శ్రీ కోర్టు వారు నీవు హాజరగుటకు తేది 13-12-2024 వ తేదికి వాయిదా వేసినారు. వాయిదా రోజు ఉదయం 10-30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని, వకీలు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేని యెడల నీ పరోక్షమందు దావా తీర్మానం చేయుదురని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
వల్లెల వెంకటరామిరెడ్డి,
వాది తర్పున అడ్వకేటు,
గిద్దలూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S No : 120/2023

ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంకి, గిద్దలూరు
Rept by Its Manger .. వాది
వర్సెస్
మారె భూలక్ష్మి వగైరా .. ప్రతివాదులు

2వ ప్రతివాది
మారె వెంకటసుబ్బయ్య
తండ్రి వెంకట సుబ్బయ్య,
అక్కపల్లె గ్రామం, కొమరోలు మండలం.

పై నెంబరు దావాలోని వాది బ్యాంకి వారు దావా బాకి రాగోరి ప్రతివాదులపైన దావా దాఖలు చేసి వున్నారు. శ్రీ కోర్టు వారు నీవు హాజరగుటకు తేది 05-12-2024 వ తేదికి వాయిదా వేసినారు. వాయిదా రోజు ఉదయం 10-30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని, వకీలు గారి ద్వారా గాని హాజరై అక్షేపణలు తెలుపుకొన వలయును. లేని యెడల నీ పరోక్షమందు దావా తీర్మానం చేయుదురని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి పుత్తర్వుల మేరకు //

ఇట్లు
వల్లెల వెంకటరామిరెడ్డి,
వాది తర్పున అడ్వకేటు,
గిద్దలూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S No : 628/2022

ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంకి, గిద్దలూరు
Rept by Its Manger .. వాది
వర్సెస్
మారంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి వగైరా .. ప్రతివాదులు

2వ ప్రతివాది
దండెబోయిన ఆంజనేయులు
తండ్రి వెంకటయ్య, రౌతుపల్లె గ్రామం,
కొమరోలు మండలం.

పై నెంబరు దావాలోని వాది బ్యాంకి వారు దావా బాకి రాగోరి ప్రతివాదులపైన దావా దాఖలు చేసి వున్నారు. శ్రీ కోర్టు వారు నీవు హాజరగుటకు తేది 09-12-2024వ తేదికి వాయిదా వేసినారు. వాయిదా రోజు ఉదయం 10-30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని, వకీలు గారి ద్వారా గాని హాజరై అక్షేపణలు తెలుపుకొన వలయును. లేని యెడల నీ పరోక్షమందు దావా తీర్మానం చేయుదురని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
వల్లెల వెంకటరామిరెడ్డి,
వాది తర్పున అడ్వకేటు,
గిద్దలూరు.

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No: 164/2015

కొల్లా నాగేశ్వరరావు .... వాది
V/s
కొల్లా వెంకన్న రావు మరి ఆరుగురు ...ప్రతివాదులు

To
1)D6 చెరుకూరి పద్మజ W/oరామాంజనేయులు,
మధురానగర్, అద్దంకి (గ్రామం
(మరియు (మండలం), బాపట్ల (జిల్లా).
2)D7 పట్టెంపూడి అరుణ కుమారి, @ అరుణ
W/o కోటిలింగం, నరసాయిపాలెం((గ్రామం)
మద్దిపాడు (మండలం), ప్రకాశం (జిల్లా).

పై తెలిపిన దావాలో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినప్పటికీ తీసుకోకుండా కాలయాపన చేస్తున్నందున ఈనోటీసు ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా పై నంబరు దావా తే:20-12-2024ది కి మీ నోటీసు నిమిత్తం వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై తేదిన పై కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 ని.లకు స్వయముగా గానీ, లేక వకీల్ ద్వారా గానీ హాజరై అక్షేపణలు తెలుపు కొనవలెను లేనియెడల మీ పరోక్షమందు తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి అనుమతితో //

అద్దంకి
తేది : 27-11-2024
ఇంటూరి హనుమంతరావు
బి.కాం,.బి.ఎల్,.
వాది తరపు అడ్వకేట్, అద్దంకి
సెల్ : 9849045636

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No: 43/2022
O.S.No: 281/2019

బూదాల జయరాములు ..... డిక్రీ హోల్డర్
V/s
నక్కల మల్లికార్జునరావు (డైడ్) మరి ఇద్దరు
...జె.డి.ఆర్స్

To
1.నక్కల సత్యవతి W/o మల్లికార్జున రావు **(JD2)**
2.నక్కల శశాంక్ యాదవ్ S/o మల్లికార్జునరావు
(JD3) సాధునగర్, చిన్న కొత్తపల్లి (గ్రామం)
అద్దంకి (మండలం), బాపట్ల (జిల్లా).

పై నెంబరు E.Pలో మీరు షెడ్యూల్ దాఖలా ఆస్తిని ఎలాంటి అన్యాక్రాంతము చేయకుండా నిరోధిస్తూ పై కోర్టు వారు ఆర్డర్ చేసి మీ నోటీసు నిమిత్తం కోర్టు వారుతేది:16-12-2024కి వాయిదా వేసినారు. కావున మీకేమైనా తాక్షేపనలు ఉన్న ఎడల పై కోర్టు వారి ఎదుట పై తేదిన ఉదయం 10.30 ని.లకు స్వయముగా గానీ, లేక వకీల్ ద్వారా గానీ హాజరై అక్షేపణలు తెలుపు కొనవలసినది. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానం చేయబడునని ఇందుమూలకముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి అనుమతితో //

అద్దంకి
తేది : 27-11-2024
ఇంటూరి హనుమంతరావు,
బి.కాం,.బి.ఎల్,.
డి.హెచ్.ఆర్ తరపు అడ్వకేట్, అద్దంకి
సెల్ : 9849045636

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి. 98/2020
ఇన్
ఓ.ఎస్. 106/2016

శేగు పాండురంగారావు ..... డి.హెచ్.ఆర్
వర్సెస్
ఇమ్మడి శ్రీకాంత్ .... జె.డి.ఆర్

జె.డి.ఆర్
ఇమ్మడి శ్రీకాంత్ అలియాస్ కాశీవిశ్వనాథ్
తండ్రి: వెంకటేశ్వర్లు, 40 సం॥
డోర్ నెం: 1-203-ఎ-34-ఎఫ్, 1వ వార్డు,
ఎస్సీ, బీసీ కాలనీ, మార్కాపురం, ప్రకాశం జిల్లా.
సెల్: 8688663479, 9603875415.

డి.హెచ్.ఆర్ నిన్ను చెరసాల యందుంచుటకే ఓ.ఎస్. 106/2016 నెంబరు డిక్రీని అమలు నెరవేర్చుటకు పై నెంబరు ఇ.పి.ని దాఖలు చేసి ఉన్నాడు. కనుక సదరు డిక్రీ అమలు నేరవేర్చుటలో నిన్ను సివిల్ చెరసాలకు ఎందుకు పంపకూడదో ఆ కారణమును చూపు నిమిత్తము నీకు నోటీసులు పంపినను చేరనందున నీకు నోటీసు ప్రతికా ముఖముగా తెలియపరచుటకు ఉత్తర్వులు పొలించి యున్నందున, మీరు హాజరగుటకు 29-11-2024కు వాయిదా కలదు. సదరు తేదీ ఉదయం 10:30 గంటలకు స్వయముగా కానీ, మీ తరపు వకీలు ద్వారా కానీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీ అక్షేపణలు తెలుపుకొనని యెడల మీ పరోక్షము నందు విమర్శచేసి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

దినము: 27-11-2024
సయ్యద్ జావీద్ అన్వర్
అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No : 562/2023

దుగ్గా రాజేశ్వరరెడ్డి ..వాది
వర్సెస్
దుగ్గా రామ మోహనరెడ్డి ..ప్రతివాది

To
ప్రతివాదుల చిరునామా
దుగ్గా రామ మోహన్ రెడ్డి తండ్రి లింగారెడ్డి,
మసీద్ బజారు, లాయర్ రాజశేఖర్ రెడ్డి
ఇంటి దగ్గర,గిద్దలూరు గ్రామం, గిద్దలూరు
మండలం,ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ రాగోరి దావా దాఖలు చేసినందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ అక్షేపణలు తెలుపుకొనుటకు 12-12-2024వ తేదీ వాయిదా వున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30ని.లకు పైకోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ అక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించ బడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 27-11-2024
ఇట్లు
శ్రీ పి. యన్.శేషశయనా రెడ్డి,
శ్రీ యం.రంగారెడ్డి,
వాది పరం అడ్వకేట్స్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా,
ఆంధ్రప్రదేశ్

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 564/2023

దుగ్గా రాజేశ్వరరెడ్డి ..వాది
వర్సెస్
దుగ్గా రామ మోహన్ రెడ్డి ..ప్రతివాది

To
ప్రతివాది చిరునామా
దుగ్గా రామ మోహన్ రెడ్డి తండ్రి లింగారెడ్డి,
మసీద్ బజారు, లాయర్ రాజశేఖర్ రెడ్డి
ఇంటి దగ్గర,గిద్దలూరు గ్రామం, గిద్దలూరు
మండలం.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ రాగోరి దావా దాఖలు చేసినందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ అక్షేపణలు తెలుపుకొనుటకు 29-11-2024 వ తేదీ వాయిదా వున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ అక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 27-11-2024
ఇట్లు
శ్రీ పి.యన్. శేషశయనా రెడ్డి,
శ్రీ యం.రంగారెడ్డి,
వాది పరం అడ్వకేట్స్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా,
ఆంధ్రప్రదేశ్

దస్తావేజులు పోయినవి

స్వర్ణ యోహాను, తండ్రి స్వర్ణ శ్రీరాములు నేను రావిపాలెం గ్రామము, టంగుటూరు మండలం, ప్రకాశం జిల్లాలో నివాసం ఉంటున్నాను. మా ఇంటికి సంబంధించి సింగరాయకొండ సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్‌లో రిజిస్టర్ కాబడిన **దస్తావేజులు నెంబర్ 6/1990** ఒరిజినల్ దస్తావేజులు జిరాక్స్ తీసుకొనుటకు పోతుండగా టంగుటూరు బస్టాండ్ సెంటర్లో పోయినది. కావున ఒరిజినల్ దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల మా చిరునామాకు గాని క్రింది ఫోన్ నెంబరుకు గాని చేర్చవలసిందిగా ప్రార్థిస్తున్నాము.

ఇట్లు... స్వర్ణ యోహాను, తండ్రి స్వర్ణ శ్రీరాములు
రావివారిపాలెం గ్రామం, టంగుటూరు మండలం, ప్రకాశం జిల్లా. **సెల్: 9553173296**

IN THE COURT OF THE HON'BLE VI ADDL. DISTRICT & SESSIONS JUDGE-CUM- FAMILY COURT RANGAREDDY DISTRICT AT :: KUKATPALLY
OS.No 260 of 2021

Between:
Sri.S.Subbarayulu, S/o.Late S.Rajaiah, (Since Died, successor/LR/Legal heir of deceased Smt.S.Devika Rani, D/o. Late S.Subbarayulu
... Plaintiff
AND
Mr.G.Srinivas Babu & others
... Defendants

To
1. Mr.G.Srinivas Babu, S/o.G.Rama Krishna Murthy, Aged about 48 yrs, Occ: Business, R/o.8-3-903/8, Nagarjuna Nagar, Ameerpet, Hyderabad.
2. Smt.K.Rekha, W/o.K.Sunil Kumar, Aged about 46 yrs, Occ: Housewife, R/o.101 D.R.K.Towers, B-Block, Bhagyanagar Colony, Opp. to KPHB, Hyderabad-72, T.S. Also at #11324 Chappell Ridge CT Glen Allen, VA 23059-5653, USA.
3. Mr.A.Srinivasa Rao, S/o.A.Subba Rao, Aged about 56 yrs, Occ: Agriculture, R/o. Lingaraopalem, Eddlapadu Mandal, Guntur District, A.P.
4. Smt.G.Swarjaya Lakshmi, W/o. G.Srenivasa Rao, Aged about 54 yrs, Occ: Housewife, R/o. Chinamana gundam, Konakana Mitta Mandal, Prakasam District, A.P.
5. M/s.Tarakarama Estates Ltd., Regd. Office at H.No.8-3-903/8, Nagarjuna Nagar Colony, Ameerpet, Hyderabad, represented by its Managing Director, Mr.G.Srinivas Babu, S/o.G.Rama Krishna Murthy.
6. M/s.Andhra Infra Projects & Industries Pvt.Ltd., Regd. office at H.No.8-3-903/8, Nagarjuna Nagar Colony, Ameerpet, Hyderabad, represented by its Managing Director, Mr.G.Srinivas Babu, S/o.G.Rama Krishna Murthy.
... Defendants No.1 to 6.

NOTICE

Whereas the plaintiff has instituted the above suit against you No.1 & 6 and another for Partition and Separate Possession. You Defendant No.1 to 6 hereby summoned to appear in this court in person or by a pleader on 13th day of December, 2024 at 10.30 A.M., to answer the same, failing which the suit will be decided exparte.

// BY THE ORDER OF THE COURT//
Sd/- M/s.M.Naga Raju, & Associates,
Advocates
A/78, Phase-II, Allwyn Colony, Kukatpally, Hyderabad-72.

కార్యకర్తలకు అండగా ఉంటాం..

(మొదటిపేజీ తరువాయి)

తట్టుకొని ముఖ్యమంత్రి కాగలిగారన్నారు. జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రతి ఇంటికీ ఏదో ఒక పథకం ద్వారా లబ్ధి చేకూరిందన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రజలకు ఏమీ చేయలేదని విమర్శించారు. వైసిపి నేతలపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడేది లేదన్నారు. ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెన్నపూస వెంకటరెడ్డి, తూము సుబ్బారెడ్డి, ఎంపీపీలు సుంకర సునీత, బ్రహ్మానందరెడ్డి, గొల్లపాటి సుధారాణి, అచ్చయ్య, జడ్పీటీసీలు నుసుం నాగిరెడ్డి, రత్నంరాజు, సర్పంచుల సంఘం అధ్యక్షులు కేసరి రామ్ భూపాల్ రెడ్డి మారం ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

లింగ నిష్పత్తి తేడా అధికంగా ఉంటే సహించం..

(మొదటిపేజీ తరువాయి)

జె.వెంకటమురళి తెలిపారు. బాపట్ల జిల్లాలో 4,42,377 గృహాలు ఉండగా, 17 లక్షల 90 వేల 116 మంది జనాభా ఉన్నట్లు చెప్పారు. నూతనంగా 14,556 మంది దివ్యాంగులకు ఓటు హక్కు కల్పించామన్నారు. ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీలతోనూ అన్ని నియోజకవర్గాలలో సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. అక్టోబర్ 27వ తేదీ నాటికి జిల్లాలో 12,91,065 ఓటర్లు ఉన్నారని కలెక్టర్ వివరించారు. యువతకు ఓటు హక్కు కల్పించడానికి క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలలో సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మతుల ఓటర్లపై విచారణ జరిపి తొలగిస్తామన్నారు.

సీఎంఓకి వెళ్లిన ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి విచారించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం 26 అర్జీలు పీజీ ఆర్ఎస్ లో నమోదు కాగా ఒక్కొక్కటిగా సమీక్షించారు. రెవెన్యూ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. సీఎం, మంత్రులకు వెళ్లిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు తాసిల్దార్లతో ఆర్డీవోలు సమీక్షలు నిర్వహించాలన్నారు. క్షేత్రస్థాయిలోకి తహశీల్దార్లు వెళ్లి విచారించాలని స్పష్టం చేశారు. ల్యాండ్ బ్యాంకు మ్యాపింగ్ చేయాలని కలెక్టర్ అన్నారు. భవిష్యత్తులో పరిశ్రమలు అభివృద్ధి కోసం భూమి అవసరమన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు మండలంలోని దిగువమిట్ట గ్రామంలో బుధవారం పోలీసులు బెల్టు షాపులపై దాడులు నిర్వహించారు. అక్రమంగా మద్యం అమ్ముతున్న తమ్మినేని గిరిబాబు అనే వ్యక్తి నుంచి 15 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు అర్బన్ సిఐ కె.సురేష్ తెలిపారు.

అధ్వానంగా రహదారి

రోడ్డుపై దుమ్ముతో వాహనదారుల అవస్థలు

పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

రహదారిపై లేస్తున్న దుమ్ము

ప్రజాశక్తి-పామూరు

పామూరు పట్టణం నుంచి సీఎస్ పురం వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉంది. ఈ రోడ్డులో ప్రయాణం చేయాలంటే కళ్లు పోతున్నాయని, నడుములు విరుగుతున్నాయని వాహనదారులు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు ఇదే రోడ్డులో ఉండటంతో రైతులు, విద్యార్థులు, మండల ప్రజలు కార్యాలయాలకు వెళ్లాలంటే ఈ రోడ్డుపై ప్రయాణించాల్సిన పరిస్థితి ఉంది. మండల అభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి చేసే కార్యాలయాలు అక్కడ ఉన్నా చిన్నపాటి పనులు పూర్తి చేయ లేకపోవడం దురదృష్టకరమని సిపిఎం మండల కార్యదర్శి షేక్ ఖాదర్ భాష, మండల ప్రజలు అంటున్నారు. పట్టణంలోని డివి పాలెం సెంటర్‌లో ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. సీఎస్‌పురం బస్టాండ్ నుంచి కరెంట్ ఆఫీస్ కాలనీ వరకు రోడ్డు అధ్వానంగా ఉండి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నా సంబంధిత అధికారులకు పట్టటం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇక్కడ కరెంట్ ఆఫీస్, తహశీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, ఎంఈవో కార్యాలయం, వెలుగు కార్యాలయం, ఏపీవో, అగ్రికల్చర్, హార్టికల్చర్, సంబంధించిన ప్రభుత్వ కార్యాలయాలు అన్ని ఇక్కడే ఉన్నాయి. అధికారులు వాహనాలతో వెళుతూ చూసుకుంటూ పోతున్నారు. రోడ్డు అధ్వానంగా ఉండి చిన్నపాటి వర్షానికి కూడా వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఉంది. రోడ్డుపై వెళ్తున్న అధికారులు పరిశీలించకపోవడం దురదృష్టకరం. వాహనాలు వెళ్తుంటే రోడ్డుపై లేచే దుమ్ముకు వెనక వెళ్లే వాహనదారుల కళ్ళు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకు మరమ్మతులు చేసి వాహనదారులకు ఇబ్బంది లేకుండా చూడాలని మండల ప్రజలు అంటున్నారు.

పొదుపు మహిళలు ఆర్థికంగా బలపడాలి

డీఆర్‌డీఏ పీడీ వసుంధర

ప్రదర్శనలో పాల్గొన్న ప్రాజెక్టు డెరెక్టర్ వసుంధర

ప్రజాశక్తి-మార్కాపురం

పొదుపు మహిళలు రుణాలు సద్వినియోగం చేసుకుంటూ వివిధ రకాల వ్యాపారాలతో ఆర్థికంగా బలపడాలని డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ టి.వసుంధర అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో మార్కాపురం నియోజకవర్గ పరిధిలోని మార్కాపురం, తర్లుపాడు, కొనకనమిట్ల, పొదిలి మండలాలకు సంబంధించిన వివోఏలకు ప్రాజెక్టులో నిర్వహిస్తున్న రుణాల రికవరీపై అవగాహన సదస్సు బుధవారం జరిగింది. ఉమెన్ లీడ్ ఎంటర్‌ప్రైజెస్ ఎస్‌హెచ్‌జి ఇన్కమ్ ప్రొఫైల్ యాప్ సర్వే గురించి, బ్యాంకు రుణాల గురించి, బాల్య వివాహాల గురించి, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, జండర్ అంశాలపై ప్రాజెక్టు డైరెక్టర్ వసుంధర మాట్లాడారు. గ్రామ స్థాయిలో పేదలతో పనిచేస్తున్న గ్రామ సంఘ వివోఏలు చక్కగా పనిచేయాలని కోరారు. అన్ని రకాల సర్వేలను తప్పులు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. మహిళా సంఘ సభ్యులు తీసుకున్న రుణాలు ద్వారా జీవనోపాదులను మెరుగుపరచుకొని, ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అంతకు ముందు మహిళలకు చైతన్యం చేసే దిశగా అవగాహన ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమంలో డి.పి.ఎం.ఐ.బి నరసింహారావు, ఎస్వీఈపీ ఏ.పీఎమ్ సుబ్బారావు, తర్లపాడు ఏపీఎం రమేష్, మార్కాపురం ఏపీఎం డి.పిచ్చయ్య, స్త్రీ నిధి మేనేజర్ సులోచన, ఎల్‌సి నాగభూషణం, సీసీలు, వివోఏలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండయ్య

చీరలు పంపిణీ

ప్రజాశక్తి - చీరాల

క్రైస్తవులు అందరూ ఎంతో భక్తి శ్రద్ధలతో ఆనందంగా జరుపుకునే పండుగ క్రిస్మస్ పండుగ అని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. బుధవారం స్థానిక గడియారస్తంభం సెంటర్‌లో చీరాల నియోజకవర్గ పాస్టర్లు మరియు ఇవాంజిలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య హాజరయ్యి మాట్లాడారు. ప్రశాంత వాతావరణంలో క్రిస్మస్ పండగ వేడుకలను ప్రజలు జరుపుకోవాలని అన్నారు. క్రిస్మస్ వేడుకలు చీరాలలో ఎంతో ప్రత్యేకతను సంతరించుకుంటుందన్నారు. క్రీస్తు చూపించిన శాంతి మార్గంలో పయనిస్తూ ప్రజల ఆదరాభిమానాలు గెల్చుకున్నాను అన్నారు. కొంత మంది అనేక విమర్శలు చేస్తూ ఆరోపణలు చేస్తున్నారని అలాంటి ఎంత ఎన్ని విమర్శలు చేసిన వాస్తవాలు ప్రజలకు తెలుసని ఇలాంటి వారికి భయపడను అన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నా ముందు ఉన్నాయని చీరాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా క్యాండిల్ సర్వీస్ చేసి కేక్ కటింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గం పరిశీలకులు నాతాని ఉమా మహేశ్వరరావు, పలువురు పాస్టర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సిఎం పర్యటన విజయవంతానికి పక్కా ప్రణాళిక

(మొదటిపేజీ తరువాయి)

ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ చెప్పారు. కార్యక్రమానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులకు త్రాగునీటి సౌకర్యం ఏర్పాటుచేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన బందోబస్తు, లా అండ్ ఆర్డర్ పర్యవేక్షణ, వాహనాల పార్కింగ్ నిర్వహణ జిల్లా ఎస్పీ వ్యవహరించాలన్నారు. హెలిప్యాడ్ నిర్వహణ, పర్యవేక్షణ బాధ్యత చీరాల ఆర్డీఓదేనన్నారు. సమావేశ ప్రాంగణం డిపిఓ పర్యవేక్షించాలన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అల్పాహారం, భోజనం ఏర్పాటు ప్రక్రియ డిఎస్ఓకు అప్పగించారు. మున్సిపల్ పాఠశాల లోపల, వెలుపల పారిశుద్ధ్యం బాధ్యత చీరాల మున్సిపల్ కమిషనర్‌దేనన్నారు. విద్యార్థుల తల్లులతో నిర్వహించే ముగ్గుల పోటీలు మహిళా, శిశు సంక్షేమ శాఖ పీడీ పర్యవేక్షించాలన్నారు. విద్యార్థుల తండ్రులకు టగ్గాఫ్ వార్ పోటీలను జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి నిర్వహించాలన్నారు. పాఠశాల ప్రాంగణంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్ట్ కమిటీ కోఆర్డినేటర్‌గా ఇంటర్మీడియట్ బోర్డ్ ఆర్ఐఓ పర్యవేక్షించాలన్నారు. పర్యావరణ సంరక్షణ కమిటీకి అగ్నిమాపక శాఖ అధికారి పర్యవేక్షణ చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరయ్యే సమావేశ వేదిక ద్వామా పిడి, అలంకరించే బాధ్యత ఉద్యానవన శాఖ అధికారిది అని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రైతుల నుంచి ప్రతి గింజా కొంటాం..

(మొదటిపేజీ తరువాయి)

బ్యాగులు, రవాణా కోసం వాహనాలు ఏర్పాటు చేసి వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ తుపాను హెచ్చరికల నేపథ్యంలో పంట నష్టపోతామన్న ఆందోళనలో వరి పంట పండించిన రైతులు దళారులకు తమ పంటలను తెగనమ్ముకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. రైతులెవరూ ఆందోళన చెందవద్దని, వరిసాగు చేసిన రైతుల నుంచి ప్రతి గింజను ప్రభుత్వం కొంటుందన్నారు. ధాన్యం తేమ విషయంలో కూడా 25 శాతం వరకు సడలింపు ఇచ్చామని, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతులకు నగదు జమ చేస్తామన్నారు. కార్యక్రమంలో కొల్లూరు మండల తహశీల్దార్ బి వెంకటేశ్వర్లు, కొల్లూరు మండల వ్యవసాయ అధికారి ఆర్ వెంకటేశ్వర్లరావు తదితరులు పాల్గొన్నారు.

త్రిపురాంతకం బస్టాండులో ఉన్న ప్రయివేటు వాహనాలు

బస్టాండులో ప్రయివేటు వాహనాలు..

ప్రజాశక్తి-త్రిపురాంతకం

మండలంలోని త్రిపురాంతకం ఆర్టీసి బస్టాండ్ ప్రైవేటు వాహనాలకు స్టాపింగ్ సెంటర్‌గా మారింది. త్రిపురాంతకం ప్రముఖ పుణ్యక్షేత్రం కావడం, ఆంధ్రప్రదేశ్ నుంచి కర్నూలు, అనంతపురం మీదుగా కర్ణాటకకు ప్రతిరోజు 70కి పైగా బస్సులు తిరుగుతూ ఉంటాయి. అయితే ఈ బస్సులు దూర ప్రాంతాల నుంచి రావడంతో ప్రయాణికులు బస్టాండ్‌లో నిలబడే వసతి ఉన్నప్పటికీ బస్టాండ్‌లోకి బస్సులు రాకుండా రాత్రి సమయాల్లో బైపాస్ మార్గాన వెళ్తూ ఉంటాయి. పగటి పూట బస్టాండ్ రోడ్డు పైన మాత్రమే బస్సులు నిలబడుతూ ఉండడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేకాకుండా రోజు సుమారుగా పది ప్రైవేటు వాహనాలు బస్టాండ్‌లోనే ప్యాసింజర్లను ఎక్కించుకొని వెళ్తూ ఉంటాయి. దీనివల్ల ఆర్టీసీ ఆదాయానికి గండి పడడంతో పాటు బస్టాండ్‌లో నుంచి రోడ్డు అవతలకు దాటాలంటే ఇబ్బందులే కాకుండా ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. ఆర్టీసీ ఉన్నతాధికారులు ప్రజల ఇబ్బందులను గుర్తించి ఆర్టీసీ అధికారిని నియమించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

మొక్కలు నాటాలి.. చెట్లను కాపాడుకోవాలి

పెద్దారవీడు ఎస్ఐ అనిల్‌కుమార్

మొక్కలు నాటుతున్న ఎస్ఐ అనిల్‌కుమార్

ప్రజాశక్తి-మార్కాపురం

కాలుష్య నివారణలో భాగంగా పచ్చదనం పెంచుకోవాలని, అందులో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, చెట్లను కాపాడుకోవాలని పెద్దారవీడు ఎస్ఐ అనిల్ కుమార్ విద్యార్థులకు సూచించారు. బుధవారం మార్కాపురం సమీపంలోని దేవరాజుగట్టు వద్ద గల కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్లాంటేషన్ ఏర్పాటు జరిగింది. ఈ సందర్భంగా ఆ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్నా క్రిష్ణ చైతన్య మాట్లాడారు. మొక్కల యొక్క ఆవశ్యకతను, మొక్కలను పెంచడం వల్ల వచ్చే ప్రయోజనాలను వివరించారు. ఆ కళాశాల దగ్గరలోని పెద్దారవీడు పోలీస్ స్టేషన్ ఆవరణలో కూడా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వెన్నా కస్తూరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో బి.ప్రభాకర్, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పివి అనిల్ కుమార్, వివిధ విభాగపు అధిపతులు పి రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్, కె.రాముడు, కె.కిషోర్‌బాబు, ప్రసన్న మురళి, జె.రమణారెడ్డి, ఏ.అమతవల్లి, పి మనోహర్, ఫిజికల్ డైరెక్టర్లు ఎన్ రంగస్వామి, ఎన్‌వి‌ఎస్ఎస్ అంజనీ కుమార్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్విడెక్ట్‌కు మరమ్మతులు చేయాలి

◆ సాగునీరు అందించి పంటలు కాపాడాలి ◆ రైతు, కార్మిక సంఘాల నేతల డిమాండ్

ప్రజాశక్తి - భట్టిప్రోలు

భట్టిప్రోలు మెయిన్ డ్రైన్‌పై ఉన్న వెల్లటూరు ఛానల్ అక్విడెక్ట్ విరిగిపోయి సాగునీరు నిలిచిపోయిన దృష్ట్యా అధికారులు యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభించి రైతులకు సాగునీటిని ఇవ్వాలని ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వేములపల్లి వెంకట రామయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం, కౌలు రైతు సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విరిగిపోయిన అక్విడెక్ట్ ప్రాంతాన్ని రైతు నాయకులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో నిర్మించిన ఈ అక్విడెక్ట్ గత నాలుగేళ్ల క్రితమే పగుళ్ళు ఇచ్చి దెబ్బతిందని, అప్పుట్లో అధికారులు స్పందించి చర్యలు తీసుకుని ఉంటే నేడు ఇలాంటి దుస్థితి ఎదుర య్యేది కాదన్నారు. ప్రస్తుతం ఈ ఛానల్ నాలుగు మండలాల పరిధిలో 50వేల ఎకరాలకు సాగునీరు విడుదలవుతూ ఉంటుంది. చివరి భూములు లేత దశలో ఉండి గింజ పాలు పోసుకుంటూ ఉండగా తక్షణ చర్యలు చేపట్టి ఆ పంటలకు సాగునీరు విడుదల చేసి పంటలను కాపాడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కౌలు రైతు సంఘం నాయకులు జి నాగరాజు మాట్లాడుతూ ఈ ఛాన ల్ పరిధిలో అధిక శాతం కౌలు రైతులే సాగు చేశారని అన్నారు. నీటి విడుదలలో జాప్యం జరిగితే కౌలు దారులే ఎక్కువగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఈపాటికే ఖరీఫ్ ఆరంభంలో కురిసిన అధిక వర్షాలకు అధిక శాతం పంటలు ముంపుకు గురై రైతులు తీవ్రంగా నష్టపోయా రని అన్నారు. ప్రస్తుతం రబీ సీజనుకు జొన్న, మొక్కజొన్న, అపరాల వంటి పంటలు సాగు చేసేందుకు సిద్ధపడ్డారని తెలిపారు. వీరంతా సాగునీరు విడుదలవుతుందనే ధృక్పధంతో ఆశగా ఉన్నారని తెలిపారు. కానీ వీరికి సాగు నీరు ప్రశ్నార్థకంగా ఉందన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ చివరి దశలో ఉన్న పంటలకు తక్షణమే నీటి వసతిని ఏర్పాటు చేసి దెబ్బతిన్న ప్రాంతంలో శాశ్వత కట్టడాన్ని నిర్మించాలని కోరారు. అనం తరం ఆర్‌ఐకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కౌలు సంఘం నాయకులు తోడేటి సురేష్, సిఐటియు కార్యదర్శి జి సుధా కర్, ఎం సత్యనారాయణ, పి మనోజ్, దీపాల సత్యనారా యణ, బొనిగల సుబ్బారావు, పప్పల ఆహరోన్, ఎప్రాం పాల్గొన్నారు.

అక్విడెక్ట్‌ను పరిశీలిస్తున్న రైతు సంఘం నేతలు

చిలకలపూడి పాపారావుకు మోపిదేవి అభినందనలు

బాధ్యతలు చేపట్టిన 'చిలకలపూడి'

ప్రజాశక్తి - రేపల్లె

ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్‌గా చిలకలపూడి పాపారావు బుధవారం విజయవాడలో బాధ్యతలు చేపట్టారు. ఆయనకు మాజీ రాజ్యసభ సభ్యులు, టిడిపి నాయకులు మోపిదేవి వెంకటరమణ రావు శుభాకాంక్షలు తెలిపారు. గొల్లపూడి బిసి సంక్షేమ భవనంలో బాధ్యతలు చేపట్టిన చిలకలపూడి పాపారావు భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని కోరారు. మంత్రి సత్యప్రసాద్ సోదరులు, టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్, పతాని మురళీధరరావు, కోపనాతి రాజశేఖర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏరిస్ సంస్థ డిప్యూటీ మేనేజర్ సుబ్రమణ్యం

రైతులకు అవగాహన

ప్రజాశక్తి - కొల్లూరు

ఆగ్రో లిమిటెడ్ సంస్థ దిగ్విజయంగా 55 వసంతాలు పూర్తిచేసుకుని 56 సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా మండలంలోని పెసర్లంక గ్రామంలో రైతు అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. సదస్సులో ఏరిస్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ జయ ప్రదీప్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వ్యవసాయ రంగంపై అవగాహన కల్పిస్తూ ప్రస్తుతం నేల ఆరోగ్య పరిస్థితులు తెలుసుకునేందుకు భూసార పరీక్షలు నిర్వహిస్తూ సమగ్ర పోషక యాజమాన్యం ద్వారా వ్యవసాయ పంటల్లో అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు. అంతే కాకుండా దేశానికి పౌష్టిక ఆహారం అందించవచ్చని అన్నారు. కార్యక్రమంలో ఎన్‌వి రత్తయ్య, జెడ్ఎస్ఎం ఎన్‌వి మాధవ్, ఆర్ఎస్ ఎంపి వెంకటేశ్వరరావు, సీనియర్ మేనేజర్ బి సుందరరాజు, సీనియర్ మేనేజర్ ప్రతాప్, జోనల్ మేనేజర్లు, ఎరువులు షాపుల డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

చేపల వేలం నిర్వహిస్తున్న అధికారులు

చేపల చెరువు వేలం పాట

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని మక్కెనవారిపాలెం పంచాయతీ కార్యాలయంలో 2024 -25, 2025 - 26 సంవత్సరానికి సంబంధించి చెరువులో చేపలు పెంచి పట్టుకొనుటకు ఇఒపిఆర్‌డి శివరామకృష్ణ ప్రసాద్ అధ్యక్షతన చెరువు వేలం పాట బుధవారం నిర్వహించారు. ముందుగా ప్రభుత్వ పాటగా రూ.1.39లక్షల నుంచి పాట ప్రారంభించారు. గ్రామానికి చెందిన మక్కెన నాగభూతు కొండలు రూ.1.45లక్షలకు పాట పాడి చెరువును దక్కించుకున్నాడు. ఈ చెరువు ఎనిమిది ఎకరాల 83 సెంట్లు విస్తీర్ణం కలిగి ఉంది. ఈ వేలం పాటలో ముగ్గురు వ్యక్తులు పోటీ పడ్డారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగార్జున, అధికారులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అశ్రద్ధ వహించొద్దు

ఐకాన్ డాక్టర్ కొండలరావు

ప్రజాశక్తి - చీరాల

మంచి ఆహారంతో మంచి ఆరోగ్యం లభిస్తుందని, ఆరోగ్యం విషయంలో విద్యార్థులు అశ్రద్ధ వహించవద్దని ఐకాన్ హాస్పిటల్ ఎండి డాక్టర్ ఎస్ కొండలరావు అన్నారు. స్థానిక ఐకాన్ హాస్పటల్ ఆధ్వర్యంలో మండలంలోని ఈపురిపాలెం బాలికోన్నత పాఠశాల విద్యార్థులకు రక్త పరీక్షలు చేశారు. పాఠశాలను తాను దత్తత తీసుకుని అభివృద్ధికి చేయూత అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పౌష్టికాహారం తీసుకో వాలని అన్నారు. తద్వారా రక్తం శాతం పెరుగుతుందని సూచించారు. అనారోగ్య బారిన పడకుండా ఉంటారని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు, సిబ్బందికి బిపి, ఇతర వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఐకాన్ హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులతో ఐకాన్ హాస్పిటల్ ఎండి డాక్టర్ కొండలరావు

రోటరీ ఆధ్వర్యంలో పాఠశాలకు కుర్చీలు బహుకరణ

రోటరీ ఆధ్వర్యంలో కుర్చీలు బహూకరణ

ప్రజాశక్తి - అద్దంకి

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అళహరి వెంకట సుబ్బమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమారుడు, రోటరీ సభ్యులు హరి ప్రసాద్ సౌజన్యంతో గాజులపాలెం ప్రాథమిక పాఠశాలకు అవసరమైన స్టీల్ వాటర్ క్యాను, కుర్చీలు, డెట్టాల్ హ్యాండ్ వాష్ బాటిల్స్ బుధవారం అందచేశారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు వీరయ్య మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని పేర్కొన్నారు. రోటరీ తరపున తమ పాఠశాలకు సహాయం చేసినందుకు హెచ్ఎం కర్నాటి నాగమణి, ఉపాధ్యాయులు దామా సుబ్బారావు, సుధారాణి దాత హరిప్రసాద్‌ను సత్కరించారు. కార్యక్రమంలో రోటరీ సెక్రటరీ చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, సందిరెడ్డి శ్రీనివాసరావు, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, చిన్ని మురళీ కృష్ణ, అళహరి హరిప్రసాద్, చిన్ని కామేశ్వరరావు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి - నిజాంపట్నం

బాల్య వివాహాలు చేయడం చట్ట రీత్యా నేరమని, చిన్న వయస్సులో పెళ్లి చేయడం వల్ల బాలికల విద్య, ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని ఎంపిడిఒ ఎన్ నాగలక్ష్మి అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే అనర్థాలు వివరించారు. యుక్తవయస్సు రాకముందే వివాహాలు చేయడం, ప్రోత్సహించడం చట్ట విరుద్ధమని అన్నారు. చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుకునే వయసులోనే వివాహాలు చేయడం వల్ల అమ్మాయి, అబ్బాయి జీవితాలు నాశనం అవుతున్నాయని చెప్పారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చెప్పారు. సచివాలయాల పరిధిలోని మహిళా పోలీసులు, పంచాయతీ కార్యదర్శులు, ఎఎన్ఎంలు, ఐసిడిఎస్ సిబ్బంది బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పోలేరమ్మ, నిజాంపట్నం పంచాయతీ కార్యదర్శి మోడి శ్రీనివాసరావు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల హెచ్ఎంలు, సచివాలయం, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ ఎన్ నాగలక్ష్మి

29న జాబ్ మేళా

ప్రజాశక్తి - అద్దంకి

ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఉపాధి కార్యాలయం, సీడాప్ ఆధ్వర్యంలో 29న అద్దంకి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల్లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి పి ప్రణయ్, ప్రిన్సిపల్ సోహేల్‌బాబు తెలిపారు. ఈ జాబ్ మేళాకు ఐసిఐసి బ్యాంక్, ఎయు బ్యాంక్, అపోలో టైర్స్, ఇలాగిరి ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు హాజరవుతున్నాయని తెలిపారు. 100కుపైగా ఖాళీలు ఉన్నాయని తెలిపారు. విద్యార్హతలను బట్టి రూ.10వేల నుండి రూ.20వేల వరకు ఉంటుందని తెలిపారు. జాబ్‌మేళాకు ఎస్ఎస్సి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, డిప్లొమా, బిఎస్సి, ఎంఎస్సి (కెమిస్ట్రీ), ఎంబిఎ, పిజి విభాగాల వరకు చదువుకున్న 18నుండి 30ఏళ్ల వయసు గల నిరుద్యోగ యువతీ, యువకులు బయోడేటా, రెస్యూమ్, విద్యార్హతల ధృవీకరణ పత్రాల జిరాక్స్, ఆధార్ నకలు, పాస్ పోర్ట్ ఫోటోతో నేరుగా ఇంటర్వ్యూ కు హాజరు కావాలని కోరారు. వివరాలకు 9542970871, 9988853335 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

గుర్రం మురళీమోహన్‌ను సత్కరిస్తున్న ఫోరం సభ్యులు

మురళీమోహన్‌కు ఘన సత్కారం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

విజయనగరంలో జరిగిన ఏపి ఎస్ఎస్‌టిఎఫ్ ఫోరం రాష్ట్రస్థాయి వేడుకల్లో మండలంలోని వెల్లటూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు గుర్రం మురళీమోహనరావును ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ రఘువర్మ, మన్యం పార్వతీపురం డిఇఒ కెపి నాయుడు చేతుల మీదగా ఘనంగా సత్కరించారు. కృష్ణా నది వరదల సమయంలో వరద ప్రాంత విద్యార్థుల కోసం చేసిన సేవలకు గుర్తింపుగా సోషల్ ఫోరం ఏర్పాట్లలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు, విద్యార్థులకు చేసిన సేవలు గుర్తింపుగా సత్కారం జరిగిందని తెలిపారు.

ఎపిజిపి బ్యాంక్‌ను సందర్శించిన విద్యార్థులు

బ్యాంకింగ్ లావాదేవీలపై అవగాహన

ప్రజాశక్తి-పుల్లలచెరువు

ఒకేషనల్ ఎడ్యుకేషన్‌లో ఐటి, ఐటీఈఎస్ కంప్యూటర్ శిక్షణపై విద్యార్థులు ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా పుల్లలచెరువులోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్‌ను బుధవారం సందర్శించారు. పాఠశాల విద్యార్థులకు డిజిటల్ లావాదేవీలు, మొబైల్ బ్యాంకింగ్, అన్ని రకాల లోన్లు, ఇన్సూరెన్స్, సైబర్ క్రైమ్ నేరాల గురించి బ్యాంక్ మేనేజర్ వినోద్ కుమార్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఒకేషనల్ ఎడ్యుకేషన్ ఇండస్ట్రియల్ విజిట్ అనేది స్వీయ అనుభవం అన్నారు. బ్యాంక్ సేవల గురించి తెలియజేసిన మేనేజర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఒకేషనల్ ట్రైనర్ వైసిహెచ్ మల్లిఖార్జున ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో హై స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పంటలు పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

పంటల పరిశీలన

ప్రజాశక్తి-పుల్లలచెరువు

మండల కేంద్రమైన పుల్లలచెరువులో సాగులో ఉన్న బొప్పాయి, మిరప పంటలను బుధవారం ఉద్యాన శాఖ అధికారి పి ఆదిరెడ్డి పరిశీలించారు. రైతులకు సూచనలు చేశారు. బొప్పాయి పంటలో ఆకు మచ్చ తెగులు సోకి క్రింది ఆకులు పండుబారి రాలిపోతున్నాయని, దీని నివారణకు ప్రాపికొనజోల్ (టిల్ట్) ఏ ఎకరానికి 400 మిలీ చొప్పున పిచికారి చేయాలన్నారు. మిరప పంటలో కుచ్చు ముడత ఎక్కువగా వస్తుందని రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాంప్లెక్స్ ఎరువుల రూపంలో భాస్వరం ఎక్కువగా వేయడం వల్ల ఇతర సూక్ష్మ పోషకాలు మొక్కకు అందకుండా చేస్తుందని చెప్పారు. అందువల్ల కొత్తగా పుట్టే ఆకులు పూర్తిగా విప్పారకుండా ఈ కుచ్చు ముడత వస్తుందన్నారు. వీటి నివారణకు బోరాన్ మందు పిచికారి చేయాలన్నారు.



మహేష్‌ను సన్మానిస్తున్న యూనియన్ సభ్యులు

ఎస్‌ఐ మహేష్‌కు ఘన సన్మానం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల ఎస్‌ఐ మహేష్‌కు మండల పాస్టర్స్ యూనియన్ కమిటీ సభ్యులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం స్థానిక పోలీస్ స్టేషన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్స్ యూనియన్ అధ్యక్షులు పూర్ణకంటి జేమ్స్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణలో ఎస్సై మహేష్ తీసుకుంటున్న ప్రత్యేక చొరవ అభినందనీయమన్నారు. ఆయన ఎస్సైగా వచ్చినప్పటి నుంచి మండలంలో దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు, అసాంఘిక కార్యక్రమాలు తగ్గుముఖం పట్టాయన్నారు. పేదలకు సాయం చేస్తున్న ఎస్సై అభినందనీయుడని తెలిపారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఎలకపాటి ఇశ్రాయేలు, సెక్రటరీ బ్రదర్ ఏసన్న, ట్రెజరర్ వై ప్రేమన్న, పాస్టర్ డి డేవిడ్ రాజు, పాస్టర్ యేసుదానం తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో సౌకర్యాల కల్పనకు కృషి

- ఇన్‌ఛార్జి డిసిహెచ్‌ఎస్ సూరిబాబు - పెద్దదోర్నాలలో సిహెచ్‌సి తనిఖీ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

రికార్డులు పరిశీలిస్తున్న డిసిహెచ్‌ఎస్ సూరిబాబు

పెద్దదోర్నాలలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని ఇన్‌ఛార్జి డిసిహెచ్ సూరిబాబు అన్నారు. బుధవారం ఆయన పెద్దదోర్నాలలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. రోగులతో మాట్లాడారు. చికిత్సలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. వైద్యశాల రూములను, ప్రాంగణాన్ని పరిశీలించారు. పాత ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి సమస్యలను కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. శ్లాబు కారకుండా మరమ్మతులు చేపట్టేందుకు కృషి చేస్తానన్నారు. వైద్యుల కొరత లేకుండా చూసి మెరుగైన చికిత్సలు అందించేందుకు చర్యలు చేపడతానన్నారు. రోగులను ఇబ్బంది పెట్టకుండా చికిత్సలు అందించాలని ఆదేశించారు. ఆయన వెంట వైద్యశాల సూపరింటెండెంట్ నాగమల్లేశ్వరి, వైద్యులు ఉన్నారు.

పొగాకు ఉత్పత్తుల వల్ల అనర్థాలపై అవగాహన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పొగాకు ఉత్పత్తుల వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె.రేణుక మాట్లాడుతూ భారతదేశంలో అమలులో ఉన్న పొగాకు నియంత్రణ చట్టం ప్రకారం బహిరంగ ప్రదేశాలు, కార్యాలయాల్లో పొగతాగడం నేరమన్నారు. అలాగే అన్ని పొగాకు ఉత్పత్తుల ప్రకటనలపై నిషేధం విధించారని తెలిపారు. 18 ఏళ్ల కంటే చిన్న పిల్లలకు వీటిని అమ్మడం నేరమన్నారు. అదేవిధంగా స్కూల్, కళాశాల ఆవరణ నుంచి 100 గజాల దూరం వరకు ఉత్పత్తులను అమ్మడం నేరమని పేర్కొన్నారు. అన్ని పొగాకు ఉత్పత్తులపై చిత్రంతో కూడిన హెచ్చరికను తప్పకుండా ముద్రించాల్సి ఉంటుందన్నారు. విద్యార్థినులు పొగాకు వలన జరిగే అనర్థాలను తమ తల్లి దండ్రులకు తెలియజేయాలని తెలిపారు. కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం ప్రిన్సిపాల్ కె తిరుమలాదేవి, ఆశావర్కర్స్ టీవీ రమణ, పి జయ,లక్ష్మికుమారి, ఉపాధ్యాయులు సక్కుబాయి, సుజాత, జ్యోతి, సునంద, శైలజ, గురవమ్మ, అంజలి, స్వాతి, పావని, ప్రియాంక, అనిత, మస్తాన్‌బి, నిహారిక పాల్గొన్నారు.

లక్ష్యాన్ని అధిగమించేందుకు ప్రత్యేక కృషి

డిఆర్‌డిఎ పీడీ వసుంధర

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

బ్యాంక్ లింకేజీ కింద అర్హులైన స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యంలో ప్రగతి సాధించాలని డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి.వసుంధర అన్నారు. బుధవారం యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ భవనంలో యర్రగొండపాలెం క్లస్టర్ ఏరియా కో ఆర్డినేటర్ డి.దానం అధ్యక్షతన గ్రామ సంఘం అసిస్టెంట్ల రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ వసుంధర మాట్లాడుతూ బ్యాంక్ లింకేజీ కింద స్వయం సహాయక సంఘాలకు లక్ష్యాన్ని అధిగమించేందుకు ప్రత్యేక కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులకు వ్యక్తిగత రుణాలు ఇప్పించేందుకు కూడా కృషి చేయాలన్నారు. స్వయం సహాయక సంఘాలలో సభ్యులు నెలవారీ జమ చేసుకున్న పొదుపును బ్యాంకుల్లో అలాగే ఉంచకుండా అంతర్గత అప్పులు తీసుకునే సౌకర్యం కల్పించాలన్నారు. సీసీలు, ఏపిఎంలు, ఏరియా కో ఆర్డినేటర్లు బాధ్యత తీసుకొని వ్యక్తిగత రుణాలు ఇప్పించాలని సూచించారు. వీటి ద్వారా వారి జీవనోపాధికి కృషి చేయాలన్నారు. స్త్రీ నిధి, ఉన్నతి పథకాల ద్వారా తీసుకున్న రుణాలను వంద శాతం రికవరి అయ్యేటట్లుగా చూడాలని ఆదేశించారు. సిఐఎఫ్, విఆర్‌యఫ్, స్త్రీనిది, ఉన్నతి, హెచ్‌డిఐయఫ్ రికవరీలు డిమాండ్ ప్రకారం చెల్లించాలని చెప్పారు. ఉమెన్ లెడ్ ఎంటర్ ప్రైజెస్ టార్గెట్ ప్రకారం ఇప్పించాలని తెలిపారు. బ్యాంక్ లింకేజీ కొత్త రుణాలు అవసరాల మేరకు ఇప్పించి అసెట్స్ గ్రౌండింగ్ చేయాలని తెలిపారు. ఈ నెల జరిగే జండర్ కార్యక్రమాలు ప్రతి వివోలో నిర్వహించి ఆన్‌లైన్‌లో ఎంటర్ చేయాలని చెప్పారు. లోకోస్ లో సంఘాలు వివో ల ప్రొఫైల్ ఎంటర్ చేసే విధానంపై అవగాహన కల్పించారు. మొబైల్ బుక్ కీపింగ్ సంఘాల గ్రేడింగ్ వచ్చే విధానంపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో హెచ్‌డి ఏపిఎం ఆదిశేషు, ఐబి ట్రైనర్ విజయలక్ష్మి, ఎపియం శ్రీనివాసరావు, యల్‌సి వెంకిరెడ్డి, స్త్రీ నిది మేనేజర్ వీరారెడ్డితో పాటు ఐదు మండలాల ఏపిఎంలు, సిసిలు, అకౌంటెంట్‌లు, వివోఏ లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఆర్‌డిఎ పీడీ వసుంధర

ఒంగోలులో తాగునీటి కష్టాలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

తాగునీటి కోసం ఒంగోలు నగరం గగ్గోలు పెడుతోంది. గత వారం రోజులుగా నగరంలో నీటి సరఫరాకు అవాంతరాలు ఏర్పడ్డాయి. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు-2 నుంచి నీటి సరఫరాలో చాలా ఇబ్బందులు జరుగుతున్నాయి. భాగ్యనగర్‌లో ప్రధాన తాగునీటి సరఫరా పైపులైను మరమ్మతులు కారణంగా ఈ సమస్య ఏర్పడినట్లు అధికారులు చెబుతున్నారు. కానీ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో అధికారులు వైఫల్యం చెందారని ప్రజలు శాపనార్థాలు పెడుతున్నారు. నగరంలోని చంద్రయ్య నగర్‌లో వారం రోజులుగా తాగునీరు సరఫరా కానందున స్థానికులు ఫిర్యాదు చేయడంతో అధికారులు అప్పటికప్పుడు నీటి ట్యాంకర్ ఏర్పాటు చేశారు.

చంద్రయ్య నగర్‌లో ట్యాంకర్ నీటిని పట్టుకుంటున్న మహిళలు

బియ్యం అందజేస్తున్న దృశ్యం

అన్నదానానికి బియ్యం అందజేత

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో జరుగుతున్న అయ్యప్ప భక్తుల నిత్య అన్నదానం కార్యక్రమానికి యర్రగొండపాలెం వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ రూ.35 వేల విలువైన 500 కేజీల బియ్యాన్ని విరాళంగా అందజేశారు. ఈ సంధర్భంగా ఆలయ నిర్వాహకులలు ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌లు ఏకుల ముసలారెడ్డి, సత్తిరెడ్డి, ఆవుల కోటిరెడ్డి, నాయకులు భూమిరెడ్డి సుబ్బారెడ్డి, దోమకాల వెంకటేశ్వర్లు, సుందర్, మాలిక్ బాషా తదితరులు పాల్గొన్నారు.



పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

లో ఓల్టేజి సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో లోఓల్టేజి సమస్య పరిష్కారమవుతుందని ఆపరేషన్ ఈఈ మాకినేని హరిబాబు అన్నారు. డి3 సెక్షన్ పరిధిలో అదనపు 5 ఎంవిఎ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మిల్క్ డైరీ సబ్‌స్టేషన్‌లో రూ.1.17 కోట్లతో ఏర్పాటుచేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను బుధవారం ప్రారంభించారు. రానున్న వేసవి కాలాన్ని దష్టిలో ఉంచుకొని సప్లయ్‌కు ఇబ్బంది లేకుండా ఈ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుచేసినట్లు ఈఈ తెలిపారు. కార్యక్రమంలో టౌన్ డీఈఈ కెవి పాండురంగారావు, డిఈఈ శ్రీకాంత్, వినయ్‌కుమార్‌రెడ్డి, ఏఈలు టి.సాంబశివరావు, శివప్రసాద్, శ్రీనివాసులురెడ్డి, లైన్ ఇన్స్‌పెక్టర్ రామాంజనేయులు, ఫోర్ మెన్ జయాకరరావు పాల్గొన్నారు.

చెంచులతో మాట్లాడుతున్న డిఆర్‌డిఏ పీడీ వసుంధర

అంకమ్మగూడెం సందర్శన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండలంలోని అంకమ్మగూడెంను డిఆర్‌డిఏ పీడీ టి వసుంధర బుధవారం సందర్శించారు. ఆ చెంచుగూడెంలోని గిరిజన మహిళలు, బాలికలతో మాట్లాడారు. వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. డిఆర్‌డిఏ ద్వారా అందుతున్న పథకాలను అడిగి తెలుసుకున్నారు. జండర్‌కు సంబంధించి అవగాహన కల్పించారు. ప్రతిజ్ఞ చేయించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో లింగ వివక్షతకు వ్యతిరేకంగా జిల్లాస్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. వద్దులను వారి పిల్లలు సరిగా చూడకుండా నిర్లక్ష్యం చేస్తే.. వారిపై కేసులు పెట్టి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో హెచ్‌డి ఏపిఎం ఆదిశేషు, చెంచు సీసీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపల్ రవిచంద్ర

ఎయిడ్స్ పట్ల అవగాహన అవసరం

ప్రజాశక్తి - రేపల్లె

ఎయిడ్స్ వ్యాధి పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ప్రిన్సిపల్ రవిచంద్ర తెలిపారు. స్థానిక ఎబిఆర్ డిగ్రీ కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధుల పట్ల అవగాహన సదస్సు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఎయిడ్స్‌కు మందు లేదని, కేవలం నివారణ ఒక్కటే మార్గమని పేర్కొన్నారు. రెడ్ రిబ్బన్ క్లబ్ కో ఆర్డినేటర్ డాక్టర్ బుజ్జి బాబు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి నివారణ చర్యల్లో భాగంగా విద్యార్థులకు డిబేట్, చిత్రలేఖన పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ దాసు, కోటేశ్వరరావు, డాక్టర్ రవీంద్ర, కె బాల గురవయ్య పాల్గొన్నారు.

పోగొట్టుకున్న బ్యాగును మహిళకు అప్పగిస్తున్న దృశ్యం

ఆటో డ్రైవర్ నిజాయతీ

ప్రజాశక్తి - పర్చూరు

గుంటూరు నుండి ఇంకొల్లుకు పర్చూరు మీదుగా ఒక మహిళ స్కూటీ మీద వెళుతూ తన హ్యాండ్ బ్యాగును పోగొట్టుకున్నట్లు, పర్చూరు నుండి ఇంకొల్లుకు వెలుచున్న ఆటో డ్రైవరైన ఆర్‌వి రంగ మార్గ మధ్యంలో పడి ఉన్న హ్యాండ్ బ్యాగును గమనించాడు. ఆ హ్యాండ్ బ్యాగును పర్చూరు ఎస్ఐ మాల్యాద్రికి అప్పచెప్పారు. ఆ హ్యాండ్ బ్యాగులో ఉన్న మొబైల్, ఎటిఎం కార్డ్స్ ద్వారా ఆ మహిళను గుర్తించి హ్యాండ్ బ్యాగును అప్పగించినట్లు, సదరు మహిళ హ్యాండ్ బ్యాగును అప్పగించిన ఆటో డ్రైవర్‌కు ధన్యవాదాలు తెలిపారు. నిజాయితీతో హ్యాండ్ బాగును అప్పగించిన ఆటో డ్రైవర్ ఆర్‌వి రంగను ఎస్ఐ మాల్యాద్రి ప్రత్యేకంగా అభినందించారు.

కెజిబివిని సందర్శించిన బి లక్ష్మీనారాయణ

కెజిబివిలో డిఎస్‌పి తనిఖీ

ప్రజాశక్తి - ముండ్లమూరు

స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను దర్శి డిఎస్పి బి లక్ష్మీనారాయణ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పరిసరాలు పరిశీలించారు. పాఠశాల యాజమాన్యానికి సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. పాఠశాలకు చుట్టుపక్కల పిట్ట గోడలను రక్షణ వలయాలుగా చుసుకోవాలని చెప్పారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. భోజన శాలను పరిశీలించారు. అనంతరం బాల్య వివాహాలు, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ వై నాగరాజు, పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గంగవరం రోడ్డులో పొంచి ఉన్న ప్రమాదం

- కోతకు గురైన రోడ్డు మార్జిన్‌లు
- ఇటుక బట్టీల పొగతో వాహన దారుల ఇక్కట్లు
- రోడ్డు వెంబడే పంచాయితీ చెత్తకుప్పలు
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - ఇంకొల్లు

ఇంకొల్లు నుంచి గంగవరం పోయే రోడ్డులో ప్రమాదాం పొంచి ఉంది. గత కొన్నేళ్లుగా రోడ్డు గుంతల మయంగా మారింది. ఇంకొల్లు నుంచి అద్దంకి పోవటా నికి గంగవరం, పొంగులూరు మీదుగా ముప్ప వరం మీదగా అద్దంకి ప్రజలు, ఆర్టీసీ బస్సులు వివిధ వాహా నాలు వెళుతుంటాయి. అద్దంకి నుంచి ఇటుక బట్టీల నుంచి ఇటుక, గుల్లకంబ వాగు నుంచి ఇసుక కూడా ఈ రోడ్డున సరఫరా చేస్తుంది. ఈ రోడ్డు నుంచి గంగవరం తో పాటు తాటిపర్తి వారిపాలెం, ఆదికట్లవారిపాలెం, చందలూరు గ్రామ రోడ్డు నుంచే విద్యార్థులు పాఠశాలకు వెళుతుంటారు. పంగులూరు, ఇంకొల్లు మండలాల్లోని గ్రామాల నుంచి, మార్టూరు తదితర పరిసర ప్రాంతాల నుంచి దగ్గుబాటి విద్యా సంస్థలకు, నివేదిత హై స్కూల్ విద్యార్థులు నిత్యం ఆయా సంస్థలకు చేరవేస్తూ ఉంటాయి. కొంత మంది విద్యార్థులు ఆటోల్లో కూడా ప్రయా ణం చేస్తూ ఉంటారు.

కోతకు గురైన రోడ్డు మార్జిన్

మండల కేంద్రమైన ఇంకొల్లుకు తాటిపర్తివారి పాలెం, గంగవరం, ఆరికట్లవారిపాలెం నుంచి వివిధ పనుల రీత్యా నిత్యం ప్రయాణాలు చేస్తూ ఉంటారు. ఈ రోడ్డు గుంతలకు తోడు ఇటీవల దగ్గుబాటి విద్యా సంస్థల నుంచి గంగవరం గ్రామంకు పోయే మలుపుల వద్ద రోడ్డు మార్జిన్, పలుచోట్ల నెర్రలించి గాళ్ళు పడి చీలిపోయింది. ఇది సింగిల్ రోడ్డు కావడంతో నిత్యం వివిధ వాహనాలు, విద్యార్థులు ప్రయాణించే రోడ్లో ఎప్పుడు ఇలాంటి ప్రమాదం జరుగుతుందోనని ఆందోళనతో వాహనదారులు ప్రయాణికులు ఉన్నారు. అధికారులు వెంటనే స్పందించి గుంటలతో పాటు దెబ్బతిన్న రోడ్డు మార్జిన్లు మరమ్మత్తులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలి: ఏడిఏ

స్వర్ణలో మాట్లాడుతున్న పర్చూడు ఎడిఎ మోహనరావు

ప్రజాశక్తి - కారంచేడు

రైతులు పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలని పర్చూరు ఎడిఎ మోహనరావు అన్నారు. మండలంలోని స్వర్ణపాలెం, దగ్గుబాడు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఎఒ కె సుధీర్ బాబు అధ్యక్షత వహించారు. సభలో ఎడిఎ ఎన్ మోహనరావు మాట్లాడుతూ రైతులు పొగాకు పంటకు బదులుగా శనగ, మినుములు, పెసలు, మొక్కజొన్న, జొన్న, కంది పంటలు సాగు చేయాలని చెప్పారు. పొగాకు మానవుల ఆరోగ్యంపైన ప్రభావం చూపుతుందని అన్నారు. అధిక విస్తీర్ణం సాగుచేయటం వలన కొనుగోళ్లు కష్టమవుతుందని అన్నారు. ఒక్కొక్క సారి మార్కెట్లో పొగాకు ధర తగ్గుతుందని చెప్పారు. తద్వారా రైతులు నష్టపోతారని తెలిపారు. ప్రభుత్వం ఈ రబీ నుండి ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పంటల భీమా అమలు చేస్తుందని చెప్పారు. దిగుబడులు ఆధారంగా క్రాప్ ఇన్సూరెన్స్ అమలు చేస్తున్నామని చెప్పారు. రబీలో 7పంటలకు భీమా అమలు చేస్తున్నామని తెలిపారు. రైతులు వాలంటీరీగా వెళ్లి మీసేవా సెంటర్స్, కామన్ సర్వీస్ సెంటర్సలో స్వంతంగా ప్రేమియం కట్టుకోవాలని అన్నారు. శనగలో ఎండు తెగుళ్ల, వేరుకుళ్ళు, కుంకుమ తెగుళ్ల రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఎఒ సుధీర్‌బాబు వివరించారు. కార్యక్రమంలో విఎఎ దుర్గారావు, కిషోర్, బిందు మాధురి పాల్గొన్నారు.

యద్దనపూడి : మండలంలోని యనమదల, యద్దనపూడి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఎఒ ఎన్ మేరిమ్మ రైతులకు పిఎం పసల్ భీమా యోజన పథకం గురించి వివరించారు. రైతులు శనగకు రూ.84, మొక్క జొన్నకు రూ.105, వరికి రూ.126, జొన్నకు రూ.38, పెసరకు రూ.36, మీముకు రూ.60 చొప్పున ఎకరాకు డిశంబర్ 31లోపు ఎకరానికి చెల్లించాలని చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ గ్రామ సహాయకుడు నరేంద్ర, సర్పంచ్‌లు, రైతులు పాల్గొన్నారు.

అద్దంకి : పూల సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందిస్తున్నదని ఉద్యాన శాఖ అధికారిణి ఎస్ దీప్తి తెలిపారు. మండలంలోని దేనువకొండ, గోపాలపురం గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బంతి, చామంతి, రోజా, మల్లె, సంపంగి పూల సాగుకు ఎకరాకు రూ.6400 ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. ఉద్యాన పంటల్లో మల్చింగ్ పేపర్ వేసుకొనేందుకు హెక్టారుకు రూ.16వేలు అందిస్తున్నట్లు తెలిపారు. 5ఎకరాల్లోపు భూమి ఉన్న రైతులకు 90శాతం రాయితీపై బిందు సేద్య పరికరాలు ఇస్తున్నట్లు తెలిపారు. ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ రబీ ఈ పంట నమోదు మొదలైందని అన్నారు. రబీలో సాగు చేసిన పంటలను రైతులు నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాగినేని రామకృష్ణ, విఎఎ వీరేశ్, అన్నాబతిన అజయ్ బాబు, యర్రా నరసింహారావు, మార్కెట్ కమిటీ అసిస్టెంట్ బాలకృష్ణ పాల్గొన్నారు.

ఇంకొల్లు : ఇడుపులపాడు, ఇంకొల్లు గ్రామాల్లో పొలం పిల్లుస్తోంది కార్యక్రమం ఎఒ పి వేణుగోపాల్ అధ్యక్షతన నిర్వహించారు. రబీలో వేసిన పంటలకు ప్రధాన మంత్రి ఫసల్ భిమా యోజన చేసుకోవాలని సూచించారు. పొగాకు పంటను తగించి ప్రత్యామ్నయ పంటలైన జొన్న, మొక్కజొన్న, శనగ పంటల వైపు మొగ్గు చూపాలని చెప్పారు. శనగ, మొక్కజొన్న పంటలు వేసేటప్పుడు విదిగా వితనశుద్ధి చేసుకోవాలని తెలిపారు.

మాట్లాడుతున్న అద్దంకి ఉద్యాన శాఖ అధికారిణి ఎస్ దీప్తి

రైతులతో మాట్లాడుతున్న యద్దనపూడి ఎఒ ఎన్ మేరిమ్మ

అలంకారప్రాయంగా గిడ్డంగి

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని పుట్టావారిపాలెం గ్రామ సమీపంలో సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి చెందిన గిడ్డంగి అలంకార ప్రాయంగా మిగిలింది. సంతమాగులూరు, బల్లికురవ మండలాలకు సంబంధించిన రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్, పశు సంపదను అభివృద్ధి చేసే లక్ష్యాలతో 10ఏళ్ల క్రితం రూ.30 లక్షల వ్యయంతో గిడ్డంగిని నిర్మించారు. ప్రస్తుతం గిడ్డంగి ప్రాంగణమంతా అడవి తుమ్మ చెట్లు, మురుగు నీరు, గడ్డి పెరిగి ఆవరణ అంతా బీడుగా మారింది. నాగార్జునసాగర్, అద్దంకి బ్రాంచ్ కాలువ ద్వారా మొదటగా సాగర్ జలాలు సంతమాగులూరు మండలంలోని భూములకు అందుతాయి. దాన్ని ఆనుకుని ఉన్న బల్లికురవ మండలం గుండా దిగువకు సాగర్ జలాలు వెళతాయి. ఈ క్రమంలో 80వేల ఎకరాలకుపైగా మిరప, మాగాణి, పండ్ల తోటలు, కూరగాయలను రైతులు సాగు చేస్తారు. పచ్చి మిరప కోతకు వచ్చే సమయంలో కొమ్మాలపాడు గ్రామం నుంచి నిత్యం 100టన్నులకు పైగా తమిళనాడు, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు రైతులు లారీల ద్వారా ఎగుమతి చేస్తారు. ఇంతటి ప్రాధాన్యత ఉన్న ప్రాంతంలో నిర్మించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ గోడౌన్ నిరుపయోగంగా మారింది. కేవలం వ్యవసాయ ఉత్పత్తులపై సెస్ వసూలు చేయడానికి మాత్రమే మార్కెట్ కమిటి పరిమితమైంది. ప్రతి ఏటా ఎఎంసి ఆధ్వర్యంలో పుట్టావారిపాలెం అడ్డరోడ్డు జంక్షన్‌లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ద్వారా రూ 1.30 కోట్లకు పైగా సెస్ వసూలు అవుతుంది. అందులో 45 శాతం వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వెలుతుండగా మిగిలింది సిబ్బంది జీతాలకే సరిపడని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో ఏఎంసి ఆవరణను అభివృద్ధి చేసే పరిస్థితి లేకుండా పోయిందని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికైనా వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి ఎఎంసి ప్రాంగణంలోని గిడ్డంగిని అద్దెకివ్వడం, ప్రాంగణాన్ని అభివృద్ధి చేసి రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులు నిల్వ చేసుకునేందుకు, అక్కడి నుండి వ్యాపార లావాదేవీలు జరుపుకునేందుకు వీలు కల్పించాలని ఆయా మండలాల రైతులు డిమాండ్ చేస్తున్నారు.

నిరుపయోగంగా ఉన్న గిడ్డంగి

మాట్లాడుతున్న తహశీల్దారు జి నాంచారయ్య

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి - నగరం

మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తహశీల్దారు జి నాంచారయ్య తెలిపారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌కు సంబందించి వరి కోత ప్రారంభించినట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్లో పండిచిన వరి సాధారణ రకం క్వింటాల్‌కు రూ.2300, 75కేజిల బస్తా రూ.1725, గ్రేడ్ 'ఎ' రకం క్వింటాల్ రూ.2320, 75 కేజిల బస్తా రూ.1740 చొప్పున అమ్ముకోవచ్చని తెలిపారు. ఎఒ మూవి రమేష్ బాబు మాట్లాడుతూ ఈ - పంట నమోదు చేసుకుని ఈకెవైసి పూర్తయిన రైతుల వద్ద నుండి మాత్రమే ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటి తహాశీల్దారు ఎన్ సత్యనారాయణ, వి శ్రీకాంత్, ఎఇఒ కె నాగ శ్రీనివాసరావు, కె తిరుపతమ్మ, విఎఎలు, ఎంపిఇఒలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

చనిపోయినా.. దళితులకు తిప్పలే..

దళితులకు స్మశాన స్థలం లేక రోడ్డు మార్జిన్‌లోనే ఖననం

ప్రజాశక్తి - పంగులూరు

జీవితాంతం ఆర్థిక సమస్యలతో పాటు అనేక సమస్యలతో సతమతమై ఆటుపోట్లను ఎదుర్కొని జీవించిన దళితులకు మరణం తరువాత కూడా సమస్యలు వెంటాడుతున్నాయి. మరణించిన దళితులను గౌరవంగా సమాధి చేసేందుకు వీలుకాక అనేక గ్రామాల్లో దళితులు ఇబ్బంది పడుతున్నారు. మండలంలో దశాబ్దాల తరబడి అనేక గ్రామాల్లో స్మశాన స్థలం సమస్యలు ఉన్నాయి. అధికారులు, పాలకుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా పరిష్కారానికి నోచుకోవడం లేదు. చనిపోయిన మృతదేహాన్ని గౌరవంగా సమాధి చేసేందుకు దళితులు నోచుకోవటం లేదు. చివరకు తమ బ్రతుకులు ఇంతేలే అనుకొని నిస్సహాయ జీవితాన్ని గడపాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దళితుల అభివృద్ధికి తాము ఎంతో చేస్తున్నామని చెప్పుకునే అధికారులు, పాలకుల నిజాయితీ ఎంతో దో ఇట్టే తెలిసిపోతుంది. స్వాతంత్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిన దళితులపై వివక్ష కొనసాగుతూనే ఉందని చెప్పడానికి దళితుల స్మశాన స్థలాల సమస్యే ఉదాహరణగా చెప్పుకోవచ్చు. మండలంలోని కల్లంవారి పాలెంలో దళితులకు దశాబ్దాల తరబడి స్మశాన స్థలం లేదు. ఎన్నికల సమయాల్లో నాయకుల హామీలే తప్ప అవి ఆచరణకు నోచుకున్న దాఖలాలు లేవు. దళితులు ఎవరైనా చనిపోతే సెంటో, కుంటో ఉన్న తమ సొంత భూమిలోనైనా సమాధి చేసుకోవాల్సి వస్తుంది. లేదంటే పంగులూరు నుండి కల్లంవారిపాలెం వచ్చే రోడ్డు ప్రక్కనైన సమాధి చేసుకుంటున్నారు. రోడ్డు ప్రక్కన సమాధి చేసుకుంటే కాలనీలోని పిల్లలు, మహిళలు అటువైపు వెళ్ళటానికి భయపడుతున్నారు. పైగా రోడ్డు మీద వచ్చే ప్రజలు కూడా ఆ సమీపానికి రాగానే తెలియని అసహనం వ్యక్తం చేస్తున్నారు. అయినా అక్కడే పొర్చాల్సి వస్తుందని, అంతకు మించి మార్గం లేదని దళితులు చెబుతున్నారు. పక్కనే ఉన్న చిన్న మల్లవరం దళితులకు స్మశాన సమస్య ఉంది. వారికున్న కొద్దిపాటి స్మశాన స్థలాన్ని వాగు విస్తరణలో కొంత కోల్పోయారు. ఉన్న స్థలం స్మశానానికి చాలటం లేదని చెబుతున్నారు. ఒకరిని పూర్చిన స్థలంలోనే మరో కరిని పూడ్చాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొండమూరు దళిత వాడలోనూ ఎవరైనా చని పోతే వారిని సమాధి చేయాలంటే శవాన్ని మోసే వారికి ఇబ్బందిగా ఉంటుందని చెబుతున్నారు. గ్రామానికి తూర్పు వైపునున్న స్మశాన స్థలం కబ్జాకు గురికావడం, అక్కడికి వెళ్లే దారి ఆక్రమణలకు గురై శవాన్ని మూసుకెళ్లాలంటే ఇబ్బందిగా ఉందని చెబుతున్నారు. అయితే ఇటీవల గ్రామానికి పరమర వైపున స్మశాన స్థలం కేటాయించినప్పటికీ సుమారు రెండు కిలోమీటర్ల దూరం ఉందని, అది కూడా రాతి నేల కావడంతో సమాధి తవ్వాలంటే ఒకరోజు పడుతుందని చెబుతున్నారు. ఆ స్థలం తమకు వద్దని మరో స్థలం కేటాయించడం గానీ, లేకుంటే పాత స్మశాన స్థలాన్ని ఆక్రమణల నుంచి తొలగించి తమకు ఇవ్వాలని అధికారులను కోరిన ప్పటికీ ప్రయోజనం లేదని చెబుతున్నారు. భగవాన్ రాజు పాలెం దళితుల స్మశానం గ్రామానికి దూరంగా ఉండటం, గ్రామం మధ్యలో స్మశానానికి తీసుకె ళ్లాలంటే ఇబ్బందిగా ఉందని దళితులు చెబుతున్నారు. ఎక్కువ దూరం ఉండటంతో ఆటోల్లో తీసుకెళ్ళాల్సి వస్తుంద ని చెబుతున్నారు. స్మశానం మొత్తం ముళ్ళ చెట్లు, పుట్టలతో నిండిపోయిందని చెబుతున్నారు. సమాధి తగ్గాలంటే చెట్లు కొట్టుకొని, పుట్టలు సరిచేసుకొని గుంత తీయాల్సి వస్తుందని చెబుతున్నారు. తమ కాలనీకి దగ్గరలో స్మశాన స్థలాన్ని కేటాయించాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బయట మంజులూరులో ఎస్సీ, బీసీ, ఎస్టీలకు ఉమ్మడిగా ఉన్న స్మశాన స్థలం ఆక్రమణలకు గురి కావడంతో ఇబ్బందులు ఎదురవుతు న్నాయని చెబుతున్నారు. అధికారులు ఇప్పటికైనా దళితుల స్మశాన స్థలాల సమస్య పరిష్కారం చేయాలని కోరుతున్నారు.

కల్లంవారిపాలెం రోడ్డు ప్రక్కనే దళితుల ఖననం దృశ్యం (ఫైల్)

స్మశాన స్థలం సమస్య పరిష్కరించాలి

మండలంలో దళితుల స్మశాన స్థలాల సమస్యను అధికారులు వెంటనే పరిష్కరించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కన్వీనర్ కోలా శరత్ డిమాండ్ చేశారు. దశాబ్దాల తరబడి దళితులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొ న్నారు. అధికారులు, పాలకులు విఫలం అయ్యారని ఆరోపించారు. పరిష్కారం చేయకపోతే ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

కోలా శరత్, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్

చిన్న సినిమాలను ప్రభుత్వం ఆదుకోవాలి

మూవీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ మా అధ్యక్షులు దిలీప్ రాజా

ప్రజాశక్తి - చెరుకుపల్లి

చిన్న సినిమాలను ప్రభుత్వం ఆదుకుని ప్రోత్సహించాలని ప్రముఖ దర్శకులు, మూవీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వ్యవస్థాపక అధ్యక్షులు దిలీప్ రాజా అన్నారు. స్థానికంగా బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. ఒకనాడు తెలుగు రాష్ట్రాల్లో మూడు వేలకుపైగా సినిమా థియేటర్లు ఉండగా నేడు 1750 థియేటర్లు మాత్రమే మిగిలాయని అన్నారు. సినిమా థి యేటర్ల నిర్వహణ కష్టతరం అవడంతో కళ్యాణ మండపాలు, షాపింగ్ మాల్స్‌గా మార్చారని అన్నారు. సినిమా రంగాన్ని ప్రోత్సహిస్తామని ప్రభుత్వం ప్రకటనలు ఇస్తుందే కానీ మౌలిక వసతులు కల్పించే విధంగా హైదరాబాదులో ఉన్నట్లుగా ఒక కాలనీ ఏర్పాటు చేయాలని కోరారు. ఈపాటికే తెలంగాణలో పాతుకుపోయి న ఫిల్మ్ ఇండస్ట్రీ ఆంధ్రప్రదేశ్‌కు రావాలంటే వస్తువుల కల్పనతోపాటు, చిన్న సినిమాలు నిర్మించే వారికి సబ్సిడీలు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. చిన్న రాష్ట్రమైన ఒరిస్సా, ఇతర రాష్ట్రాల్లో చిన్న సినిమాల నిర్మా ణానికి ప్రభుత్వాలు రూ.50లక్షల వరకు సబ్సిడీలు అందజే స్తున్నాయని తెలిపారు. మన రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తరువాత చిన్న సినిమాలపై ఎటువంటి చర్యలు తీసుకో లేదని అన్నారు. వెంటనే లబ్ధి చేకూరే విధంగా ప్రభుత్వం ఆలోచించాలని కోరారు. గతంలో బ్యాంకింగ్ రంగం, విమాన రంగం జాతీయకరణ చేసిన విధంగా సినిమా హాల్స్ కూడా జాతీయకరణ చేయాలని కోరారు. ఆంధ్ర, తెలంగాణలో ఉన్న థియేటర్లను కేవలం 10మంది వ్యక్తులు మాత్ర మే శాసిస్తున్నారని, వారి చేతుల్లోనే సినిమా థియేటర్లన్నీ ఉండటంతో చిన్న సినిమాలు వి డుదల చేయడం కష్టతరంగా మారిందని అన్నా రు. గత సంవత్సరం 79 సినిమాలు సెన్సార్ సర్టిఫికెట్ కూడా పూర్తి చేసుకొని విడుదల కాలే దంటే చిన్న సినిమాలు నిర్మించడం, విడుదల చేయడం ఎంత కష్ట తరంతో కూడుకున్నదో అర్థమవుతుందని అన్నారు. సినిమా హాళ్లను జాతీయం చేయడం ద్వారా పెద్ద సినిమాలకు 3వారాలు ఇచ్చి ఒక వారం చిన్న సినిమాలకు నెలలో ఇచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. పెద్ద సినిమాలను వారి ఫ్యాన్స్ ఆడిస్తారని, చిన్న సినిమాలను ఏదైనా సందేశాత్మక సినిమాలను నిర్మించాలంటే ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్లో సినిమా రంగం అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం సాధ్యమైనంత త్వరగా వసతుల కల్పన, నిర్మతల రంగాన్ని ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అసిస్టెంట్ డైరెక్టర్ డోనే నరేష్, ఇంటూరు విజయభాస్కర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మా అధ్యక్షులు, దర్శకులు దిలీప్ రాజా

ఇసుక తవ్వకాలతో పొంచి ఉన్న ప్రమాదం

కృష్ణానది ఒడ్డునే తవ్వకాలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రభుత్వ ఉచిత ఇసుక పోలసీని ప్రవేశపెట్టింది. దీంతో ట్రాక్టర్ యజమానులు ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా ఇసుక తరలిస్తున్నారు. మండలంలోని పెదలంక గ్రామంలోని కాకులడొంక నుండి మద్య గూడెం వరకు వందల సంఖ్యలో ట్రాక్టర్లతో ఇసుక తరలిస్తున్నాయి. ఈ రేవులో ఇసుక కృష్ణ నది ఒడ్డు అంచున ఉండటంతో ట్రాక్టర్లు ఇసుకను తరలిస్తే పంట పొలాలకు ముప్పు పొంచి ఉందని ఆ ప్రాంత రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు గ్రామాల మధ్య నదిలో వ్యవసాయ పంపుసెట్లు ఏర్పాటు చేసి ఉన్నాయని, ఇసుక తరలిస్తే కృష్ణా నదికి పోటు వచ్చే సమయంలో ఉప్పునీరు ఎగతట్టి భూగర్భ జలాలు ఉప్పుగా మారే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. ఉచిత ఇసుక కొరకు ప్రభుత్వం నిర్దేశిత రీచ్‌లను ఏర్పాటు చేస్తే ఆదే ప్రాంతంలో ఇసుక తరలించుకునేందుకు అవకాశం ఉంటుంది. కానీ ఎక్కడైనా తరలించుకునే అవకాశం ఉండటంతో ట్రాక్టర్లు ఎక్కడికక్కడ అడిగేవారే లేకుండా విచ్చలవిడిగా తరలిస్తున్నారని, అధికారులు సైతం ప్రభుత్వ నిబంధనలను పాటించటంతో ఇసుక తరలింపు వలన పంట పొలాలకు ఉప్పు వాటిల్లే ప్రమాదం ఉందని రైతుల వాపోతున్నారు. అంతేకాక నదికి అంచున ఉన్న ఇసుకను తరలిస్తే భవిష్యత్తులో నదికి వరదలు సంభవిస్తే నది ఒడ్డు కోతకు గురై పంట పొలాలు సైతం నదిలో కలిసిపోయే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇసుక ఇంటి నిర్మాణాలకు వినియోగించు కునేందుకు సంబంధిత పంచాయితీ కార్యదర్శి నుండి అనుమతి పత్రం పొంది ఇసుక తరలించుకోవాల్సి ఉంది. కానీ ఇదే అదునుగా కొందరు ట్రాక్టర్లతో ఇసుక తరలించి పెద్ద ఎత్తున అక్రమ వ్యాపారానికి తెర లేపారనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ప్రభుత్వం దృష్టి సారించి ఉచిత ఇసుక వలన రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని రైతుల కోరుతున్నారు.

కాకులడొంక రేవులో ఇసుక కొరకు ట్రాక్టర్లు

సిఎం సహాయనిధి చెక్కులు అందజేస్తున్న ఆనందబాబు

సిఎం సహాయ నిధి చెక్కుల అందజేత

ప్రజాశక్తి - వేమూరు

మండలంలోని పల్లెకోన గ్రామానికి చెందిన జుజ్జవరపు సుధీర్ బాబు, పెదపులివర్రు గ్రామానికి చెందిన నీలా కృపావతి, పల్లెకోన గ్రామానికి చెందిన పరిశ మౌనిక, ఓలేరు గ్రామానికి చెందిన వడ్లమూడి నాగమణి అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేసుకున్నారు. చికిత్స కోసమైన బిల్లను శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు సిఎంఆర్ఎఫ్‌కు సిఫార్సు చేశారు. దీంతో జుజ్జవరపు సుధీర్‌కు రూ.53,500, నీలా కృపావతికి రూ.43,914, పరిశ మౌనికకు రూ.30వేలు, వడ్లమూడి నాగమణికి రూ.20వేల చొప్పున మొత్తం రు.1,47,414 మంజూరైనట్లు తెలిపారు. ఈ మొత్తాన్ని వారి కుటుంబ సభ్యులకు చెక్కుల రూపంలో శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు చేతుల మీదుగా అందజేశారు.

వర్షాల హెచ్చరికలతో వరి రైతులకు సూచనలిస్తున్న ఎఒ

వరి కోతలు వాయిదా వేసుకోవాలి

ప్రజాశక్తి - చెరుకుపల్లి

డిసెంబర్ 2వరకు భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో వరి రైతులు కోతలను వాయిదా వేసుకోవాలని ఎ. టి బాలాజీ గంగాధర్ సూచించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయు గుండం నేపధ్యంలో దక్షిణ కోస్తా ప్రాంతానికి భారీ వర్షాలు వచ్చే సూచన ఉన్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో రైతులందరూ జాగ్రత్త వ్యవహరించాలని సూచించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఆయన బుధవారం పర్యటించారు. రైతులకు పలు సూచనలు చేశారు. ఈపాటికే యంత్రాలపై నూర్పిడలు అయినట్లయితే ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా అమ్ముకోవాలని చెప్పారు. మామూలు కోతలు కోసినట్లయితే వెంటనే కుప్పలు వేయాలని సూచించారు. వర్షాలకు నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.

భట్టిప్రోలు : ఈ నెల 29, 30తేదీల్లో తుఫాను సంభవించే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న దృష్ట్యా రైతులు వరి కోతలు కోయవద్దని ఎఒ సిహెచ్ సునీత సూచించారు. అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ తెలియచేసిందని తెలిపారు. మండలంలో రైతులు ఎవరు డిసెంబర్ 2వరకు వరి కోతలు చెయ్యొద్దని తెలిపారు. ఈపాటికే కోతలు కోసి ఉంటే గింజలను సంబంధిత రైతుసేవ కేంద్రాల ద్వారా విక్రయించుకోవాలన్నారు.

29 నుండి పారిశ్రామిక సర్వే

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని అన్ని గ్రామాల్లో 29 నుండి సన్న, చిన్న, మధ్యతరహా పరిశ్రమల సర్వే చేయనున్నట్లు ఎంపిడిఒ బత్తిన శింగయ్య తెలిపారు. సర్వే ద్వారా పరిశ్రమల ప్రస్తుత స్థితిగతులను తెలుసుకోనున్నారు. ఈ పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన ప్రభుత్వ విధానాల రూపకల్పనకు సర్వే ఉపయోగించుకోనున్నారు. ఆయా పరిశ్రమల్లో సిబ్బందికి అవసరమైన శిక్షణ, ఇతర సదుపాయాల కల్పన కోసం సర్వేలో వచ్చిన వివరాలను ఉపయోగించు కోనున్నారు. కావున మండలంలోని పరిశ్రమల యజమా నులు సర్వే చేయనున్న సచివాలయ సిబ్బందికి సహకరించి అవసరమైన సమాచారం ఇవ్వాలని కోరారు.

పరిశ్రమలపై సమగ్ర సర్వే

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలపై సమగ్ర సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. ఎంఎస్ఎంఇ(సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల) నిర్వహణ సర్వేపై బుధవారం స్థానిక కలెక్టరేట్ నుంచి జిల్లా, మండల స్థాయి అధికారులకు వీక్షణ సమావేశం ద్వారా కలెక్టర్ అవగాహన కల్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలను గుర్తించే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన అత్యాధునికమైన సర్వే సపోర్ట్ యాప్‌లో ఎంఎస్ఎంఈలను నిక్షిప్తం చేయాలన్నారు. ఈనెల 29 నుంచి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు సర్వే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ కనెక్షన్‌లను సైతం క్యాటగిరి-1, క్యాటగిరి-2, క్యాటగిరి-3 కింద నిర్ధారించాలన్నారు. చిన్న పరిశ్రమలు, వివిధ ఉత్పత్తులు ఉండే వ్యాపారాలను సైతం ఇందులో చేర్చాలన్నారు. సర్వే కి సంబంధించిన వివరాలపై అవగాహన కల్పించారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ ఇన్చార్జి జిఎం ఏ జయలక్ష్మి, ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ ఎం మధు, జోనల్ మేనేజర్ కె మంగాదేవి, పరిశ్రమల శాఖ ఏడి ఏ సుమధుర వాణి, ఐపీఓ వి సురేంద్ర, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, మండలాల నుంచి తహసిల్దార్లు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటర్ల నమోదు ప్రక్రియ

- ఫిర్యాదులకు తావు ఇవ్వొద్దు
- అధికారులకు ఓటర్ల జాబితా పరిశీలకులు సూర్యకుమారి ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఓటర్ల నమోదు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడంతో పాటు ఫోటో ఓటర్ల జాబితాలో ఫిర్యాదులకు తావు లేకుండా రూపొందించడంపై ప్రత్యేక దష్టి సారించాలని రాష్ట్ర మహిళాభివద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి, ఓటర్ల జాబితా పరిశీలకులు ఏ.సూర్య కుమారి తెలిపారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఓటర్ల జాబితా పరిశీలకులు కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా తో కలిసి ఎస్ఎస్ఆర్-2025 ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణపై ఈఆర్ఓలు, నోడల్ అధికారులతో, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుచున్న 2025 ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయా అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా పరిశీలకులు సూర్య కుమారి మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణకు ఓటర్ల జాబితా ఎంతో కీలకమైందని, అటువంటి జాబితా రూపకల్పనలో ఎటువంటి తప్పులకు తావులేకుండా స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను పకడ్బందీగా తయారు చేయాలన్నారు. జిల్లాలో 18-20 సంవత్సరాల వయస్సు కలిగిన యువతను ముఖ్యంగా డిగ్రీ కళాశాల విద్యార్థులను నూతన ఓటర్లుగా చేర్పించడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఓటర్ నమోదు ఫారాలు

మాట్లాడుతున్న సూర్యకుమారి

విద్యార్థులకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. ఓటర్ల జాబితాలో లాజికల్, డెమోగ్రాఫికల్ పొరపాట్లు ఉంటే వాటిని పూర్తిస్థాయిలో సవరించాలన్నారు. ఓటర్ల జాబితా సవరణలో భాగంగా కార్యక్రమంలో ఓటర్ల తొలగింపు సమయంలో ఒకటికి రెండుసార్లు క్షుణంగా పరిశీలించాలన్నారు. ఓటర్ కార్డుకు ఆధార్ మ్యాపింగ్ ప్రక్రియ వంద శాతం పూర్తీ చేసేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఓటర్ల జాబితా తయారీ సమయంలో ఇపి రేషియో, జండర్ రేషియో అంశాల్లో ఉన్న వ్యత్యాసాలను పరిశీలించుకోవాలన్నారు. ఓటరుగా నమోదు, సవరణకు అర్హులైన వారు ఎవరైనా సరే ఫారం 6, 7, 8 ధరఖాస్తు ఫారాలను భర్తీ చేసి అందజేయాలన్నారు. రానున్న నెల రోజుల సమయంలో ఈ విషయంపై ప్రత్యేక దష్టి పెట్టాలని బిఎల్ఓలతో ఇఆర్ఓలు సమావేశం నిర్వహించాలన్నారు. స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు బిఎల్ఓల సేవలను వినియోగించుకోవాలన్నారు. ఓటరు నమోదు కార్యక్రమంలో రాజకీయ పక్షాల ప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. రాజకీయపక్షాల ప్రతినిధులు కూడా బూత్ స్థాయిలో ఏజెంట్స్ ను నియమించుకోవాలన్నారు. కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో ఒక పార్లమెంట్ నియోజకవర్గం, 8 అసెంబ్లీ నియోజకవర్గాలు, 8 మంది ఇఆర్ఓలు ఉన్నారన్నారు. ఓటరు జాబితాకు సంబంధించి అక్టోబరు 29 నాటికి 18,19,566 మంది ఓటర్లుగా నమోదై ఉన్నారని, వారిలో 9,06,234 మంది పురుషులు, 9,13,218 మంది మహిళలు, 114 మంది ఇతరులు ఉన్నారన్నారు. జిల్లాలో 2,183 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని వాటన్నింటిని పరిశీలించడం జరిగిందన్నారు. 2025 ఓటర్ల జాబితా సవరణ షెడ్యూల్ ప్రకారం ఓటర్ నమోదు ప్రక్రియను చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. జిల్లాలో 2025 ఓటర్ల జాబితా సవరణలో భాగంగా ఈ నెల 9,10, 23, 24 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలు నిర్వహించామన్నారు. డిశంబరు 24 నాటికి క్లైయిమ్ లు అభ్యంతరాలను పరిష్కరించామన్నారు. తుది జాబితాను 2025 జనవరి 6 వ తేదీన ప్రకటిస్తామన్నారు. జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలు ద్వారా 18-19 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారిని ఓటర్లుగా నమోదు చేస్తున్నామన్నారు. వంద శాతం ఆధార్ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయటానికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు. సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, జిల్లా రెవిన్యూ అధికారి బి.చిన ఓబులేసు, ఒంగోలు, కనిగిరి ఆర్డీవోలు కె.లక్ష్మి ప్రసన్న, కేశవర్ధన్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లోకేశ్వ ర రావు, వరకుమార్, వెంకట శివ రామిరెడ్డి, ఎం. వెంకట సత్యనారాయణ, ఎఈఆర్ఓలు, వైసీపీ ప్రతినిధి దామరాజు క్రాంతికుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి షేక్ రసూల్, బిజెపి ప్రతినిధి బసినేపల్లి రాజశేఖర్, గుర్రం సత్యం, సిపిఎం ప్రతినిధి బి.రఘురామ్ పాల్గొన్నారు.

స్వానిధి పథకాన్ని

వీధి వ్యాపారులు వినియోగించుకోవాలి

- మెప్మా పీడీ టి.రవికుమార్ - 69 మంది లబ్ధిదారులకు రుణాలు పంపిణీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

స్వా నిధి పథకాన్ని వీధి వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.రవికుమార్ తెలిపారు ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలోని వీధి విక్రయదారుల ప్రయోజనం కోసం "స్వానిధి భీ - స్వాభిమాన్ భీ" పక్షోత్సవాలలో భాగంగా యూనియన్ బ్యాంక్ నుండి 69మంది స్వానిధి లబ్దిదారులకు రుణాలు పంపిణీ చేశారు. యూనియన్ బ్యాంక్ డిప్యూటీ రీజినల్ హెడ్ శ్రీనివాసరావు, చీఫ్ మేనేజర్ సాంబశివరావు మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న ప్రతి స్వానిధి లబ్ధిదారులకు డిజిటల్ జర్నీ ద్వారా వెంటనే రుణాలు మంజూరు చేస్తున్నామన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ తేళ్ల రవికుమార్ మాట్లాడుతూ వీధి విక్రయదారుల

మాట్లాడుతున్న మెప్మా పీడీ టి.రవికుమార్

సమగ్రభివద్ధి, సాధికారత ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం స్వానిధి పథకం ను అమలు చేస్తుందన్నారు. ఈ పథకం ద్వారా 8 రకాలైన సోషియో,ఎకనామిక్, భద్రత పథకాలలో వారు తప్పకుండా నమోదుకావాలని, వాటి ద్వారా వ్యాపారాలకు, కుటుంబానికి సెక్యూరిటీ ఉంటుందని, తెలియజేశారు, డిజిటల్ ట్రాన్సాక్షన్స్, క్యూఆర్ కోడ్ స్కానర్లతో ఉపయోగాలు, డిజిటల్ ట్రాన్సాక్షన్‌తో వారికి వడ్డీ, సబ్సిడీ వస్తుందన్నారు. . అధిక వడ్డీల బారినపడి చిరువ్యాపారులు చితికి పోకుండా ఉండేందుకు పీఎం స్వానిధి దోహదపడుతుంది.ప్రధానంగా సోషల్ సెక్యూరిటీ స్కీమ్స్ ద్వారా పిఎం సురక్ష బీమా యోజన, పిఎం జీవనజ్యోతి బీమా యోజన, పిఎం జనదన్ యోజన, వన్ నేషన్ వన్ రేషన్ కార్డ్, పిఎం జన సురక్ష యోజన, భవన నిర్మాణ కార్మికుల ఇన్సూరెన్స్, పిఎం మాత వందన యోజన, ఆయుష్ మాన్ భారత్,వంటి పథకాలను వివరించారు. కార్యక్రమంలో టిఇ (ఎల్‌హెచ్) ఎన్.జయ కుమార్, టిఇ(హెచ్ఎన్, ఎస్ఎస్) డి. సంతోష్ కుమార్, ఒంగోలు సిటీ మిషన్ మేనేజర్ జి.కల్పన ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ కమ్యూనిటీ ఆర్గనైజర్ లు, రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులివ్వండి

కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీని కోరిన ఎంపీ మాగుంట

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లాలో పలు అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వాలని కేంద్ర రోడ్డు, రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి కోరారు. బుధవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని పార్లమెంటు భవనంలోని ఆయన కార్యాలయంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పలు అభివృద్ధి పనులకు సంబంధించిన వినతిపత్రాన్ని ఆయనకు అందించారు. ఈ సందర్భంగా ఒంగోలు ఎంపీ మాగుంట మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలోని కంభం - పాపినేనిపల్లి రోడ్డు. మార్కాపురం- తర్లుపాడు రోడ్డు. యర్రగొండపాలెం - దర్గి రోడ్డు. ఊళ్ళపాలెం- వేములపాడు రోడ్డు, ఎస్కె రోడ్డు - భైరవకోన రోడ్డు, కనిగిరి - గుడిపాడు రోడ్డు, కురిచేడు - దొనకొండ రోడ్డు, నాయుడుపాలెం- ఒంగోలు-నంద్యాల రోడ్డు, కారుమంచి- ఈతముక్కల - మోటుమాల రోడ్డులో బకింగ్ హామ్ కెనాల్ పై హై లెవెల్ బ్రిడ్జ్, త్రోవగుంట - చదలవాడ బైపాస్ రోడ్డు లో విద్యుత్ దీపాల

కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీతో మాగుంట

ఏర్పాటు, శానికవరం గ్రామం, దోర్నాల- కుంట నేషనల్ హైవే నుండి సర్వీస్ రోడ్డు, సింగరాయకొండ వద్ద ఎమర్జెన్సీ ల్యాండింగ్ రోడ్డు మరమ్మతులు, అదనపు పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సింగరాయకొండ ఎమర్జెన్సీ ల్యాండింగ్ రోడ్డు మరమ్మతులు, అదనపు పనులు, త్రోవగుంట - చదలవాడ బైపాస్ రోడ్డు లో విద్యుత్ దీపాల ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తానన్నారు. మిగతా పనులకు త్వరలో నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.

'కిమ్స్'లో అరుదైన శస్త్రచికిత్స

విజయవంతంగా లాపరోస్కోపిక్ అడ్రినల్ కణితి సర్జరీ

ప్రజాశక్తి-ఒంగోలు

ఒంగోలులోని కిమ్స్ హాస్పిటల్‌లో జిల్లా లోనే తొలిసారిగా నిర్వహించిన లాపరోస్కోపిక్ (అధివక్క గ్రంధి) అడ్రినల్ కణితి సర్జరీ విజయవంతమైంది. బుధవారం హాస్పిటల్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వైద్యులు వివరాలు వెల్లడించారు. 40 సంవత్సరాల వయస్సు గల స్త్రీ గత ఆరు నెలలుగా కడుపు నొప్పి మరియు హై బీపీతో బాధ పడుతూ కిమ్స్ హాస్పిటల్‌ను సంప్రదించింది. అక్కడి డాక్టర్స్ ఆమెను పరీక్షించి తన అడ్రినల్ గ్రంధిలో కణితి ఉందని నిర్ధారించారు. దానికి సర్జరీ అవసరం అని నిర్ణయించారు. ప్రముఖ లాపరోస్కోపిక్ మరియు గ్యాస్ట్రో సర్జన్ డా.కార్తీక్‌బాబు పెరుమాళ్ళ వైద్య బందం

వివరాలు వెల్లడిస్తున్న కిమ్స్ డాక్టర్

ఆమెకి లాపరోస్కోపిక్ పద్ధతిలో ఎటువంటి కోత లేకుండా ఆ కణితిని విజయవంతంగా తొలగించారు. అడ్రినల్ గ్రంధి నుండి ఏర్పడ కణితలు తొలగించడం చాలా క్లిష్టతరం అని, ఆపరేషన్‌లో రక్తస్రావం మరియు బి.పి. పెరగడం వల్ల ప్రాణాంతకమవుతుందని చెప్పారు. అందువల్ల ఇటువంటి సున్నితమైన ఆపరేషన్లు లాపరోస్కోపిక్ పద్ధతిలో చేయడం అరుదు మరియు సాహసం అని డాక్టర్ కార్తీక్‌బాబు తెలిపారు. ఇటువంటి క్లిష్టమైన ఆపరేషన్‌ను విజయవంతం చేసిన వైద్య బందం డాక్టర్ కార్తీక్ బాబు, డాక్టర్ ఇమ్రాన్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ అనూషలను కిమ్స్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీహరిరెడ్డి, హాస్పిటల్ ఈ.డి. గిరినాయుడు, సిఒఒ అంకిరెడ్డి అభినందించారు.

అర్బన్ మార్కెట్‌కు విశేష స్పందన

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

డ్వాక్రా ఉత్పత్తుల అమ్మకాల కోసం మెప్మా ఆధ్వర్యంలో అద్దంకి బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన అర్బన్ మార్కెట్‌కు విశేష స్పందన లభించింది. రెండో రోజైన బుధవారం అర్బన్ మార్కెట్ ను మెప్మా పీడీ తేళ్ల. రవికుమార్, యూనియన్ బ్యాంకు రీజినల్ డెప్యూటీ హెడ్ శ్రీనివాసరావు, చీఫ్ మేనేజర్ సాంబశివరావు సందర్శించారు. వారు ప్రదర్శించిన ఉత్పత్తులను చూసి సంతోషాన్ని వ్యక్తం చేసి ఇంకా మెరుగైన, ప్రయోజనకరమైన ఉత్పత్తులు రావాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘ మహిళలకు బ్యాంకులు రుణపరపతి కోసం ఎన్నో మెరుగైన పథకాలను అమలుచేస్తున్నాయన్నారు. ఇటువంటి తరుణంలో మహిళలు ఆర్థికాభివద్ధివైపు, సుస్థిర జీవనోపాధుల, ఉత్పత్తి రంగాలలో రాణించాలని అభిప్రాయపడ్డారు. మెప్మా పీడీ టి.రవికుమార్ మాట్లాడుతూ ప్రతి నెలలో రెండు రోజులు నిర్వహించే మెప్మా అర్బన్ మార్కెట్ ను ఒంగోలు నగర ప్రజలు దర్శించి కొనుగోలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిటీ మేనేజర్ జి.కల్పన టిఇ (ఎల్‌హెచ్) ఎన్.జయ కుమార్, టిఇ(హెచ్ఎన్, ఎస్ఎస్) డి. సంతోష్ కుమార్ పాల్గొన్నారు.